# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

ఆదివారం, నవంబర్ 17, 2024 | సంపుటి - 20 | సంచిక 49 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064


## ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

**మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ !!**
**10 మంది చిన్నారులు మృతి**
**మరో16 మంది చిన్నారులు తీవ్ర గాయాలు**

ఝాన్సీ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పినా ఇప్పుడు భిన్నమైన వార్తలు వస్తున్నాయి. 2లో

# శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

## ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్‌లు కాలరాసారు

**తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది**
**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం**
**ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం**
**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి**



శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రాపూర్ : శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు%ొ% హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజక వర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శత విధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు 2లో

## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

**రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?**
**ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం**
**ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్**



హైదరాబాద్ : ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. 2లో

## ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

పదకొండు నెలల్లో మెరుగైన పాలన
కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్ : గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయ పడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు. మిగతా 2లో

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

**ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది**
**ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం**
**భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
**హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ**
**ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు**
**పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని**




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్ర వాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేక పోతున్నా రన్నారు. భయం భయంగా జీవిం చాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జి బిషన్‌లో చూశాను. 2లో

## బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

**జీ -20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు పర్యటన**

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించ బోతున్నారు. మిగతా 2లో



## వాజ్‌పేయ్ పునాదులు వేస్తే.. మోడీ బలోపేతం చేశారు

**ఆర్థికంగా బలమైన దిశగా భారత్ పయనం**
**భారత యువతకు ప్రపంచాన్ని శాసించే శక్తి**
**దేశ రాజకీయాల్లో తెలుగుదేశం ఎప్పుడూ ముందే**
**హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బాబు**

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించిందని ఏపి సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోందని, రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందని అన్నారు.

న్యూఢిల్లీ : నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతృత్వం లోనే ముందుకు వెళ్తాం. హరియాణా సీఎం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు.. హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2లో

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

**బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు**
**కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన**



మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు.

హైదరాబాద్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగు తోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తు న్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టు బడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లిం ల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. మిగతా 2లో

## కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

**డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది**
**మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు**



వరంగల్ : కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా? ...డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. 2లో

# ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు.ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక అలారం మోగింది. కానీ.. ఆ వార్డులో ఉంచిన అగ్నిమాపక సిలిండర్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సిలిండర్‌లో నింపిన లిక్విడ్‌ను గడువు తేదీ కూడా ముగిసినట్లు తేలింది. అంటే అగ్నిమాపక యంత్రం గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ఈ సిలిండర్లు ఖాళీగా ఉన్నాయని చూపించేందుకు ఇక్కడే ఉంచారు.

# ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

## కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్ధించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

**రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ**

**రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు**

**పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు**

**పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు**

హైదరాబాద్ : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్–3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్–1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్–2 పరీక్ష నిర్వహిస్తారు.పేపర్–3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్–3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్–3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్–3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్–3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్**

నల్లగొండ : నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు.భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# వాజ్‌పేయ్ పునాదులు వేస్తే.. మోడీ బలోపేతం చేశారు

ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మన దేశంలో కూడా మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్‌మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ఒక ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30–40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు భారత్‌కి వచ్చి పరిపాలించిన తరహాలో మనం కూడా ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలుతాం. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి... కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి.. దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు.సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. గత వైకాపా పాలనలోనూ..ఇప్పుడూ ఇలాంటి దురాగతాలు లెక్కకు మిక్కిలి చోటుచేసుకోవడం దారుణమన్నారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని. వ్యక్తిత్వ హననం జరుగుతోందన్నారు.

## బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16–17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18–19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న %+%20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో ??డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా–కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

# తీవ్ర వాయు కాలుష్యంతో హర్యానాలో పాఠశాలు మూసివేత

**5వ తరగతి వరకు మూతపడ్డ పాఠశాలలు**

న్యూఢిల్లీ : ఢిల్లీని వణికించిన తీవ్ర వాయు కాలుష్యం.. ఇప్పుడు హర్యానాకు చేరింది. హర్యానాలో కాలుష్య విధ్వంసం సృష్టించింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం 5వ తరగతి వరకు పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాఠశాలలు మూతపడనున్నాయి. కేవలం ఆన్‌లైన్ తరగతులు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లకు లేఖ రాసింది. ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో తీవ్రమైన ఏక్యూఐ స్థాయిలు.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రస్తుత పరిస్థితిని సంబంధిత డిప్యూటీ కమిషనర్ అంచనా వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని లేఖలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులను నిర్వహించడానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు. పాఠశాలల మూసివేతపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లు నిర్ణయం తీసుకోవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహిపాల్ దండా తెలిపారు. హర్యానాలోని ఎనిమిది నగరాల్లో ఏక్యూఐ దారుణంగా ఉంది. భివానీ అత్యంత కలుషితంగా మారింది. భివానీతో పాటు, బహదూర్‌ఘర్, సోనిపట్, జింద్, రోహ్‌తక్, కైథాల్, కర్నాల్, గురుగ్రామ్‌లలో గాలి అత్యంత దారుణ స్థితి ఉంది. అలాగే.. రాష్ట్రంలోని 10 నగరాలలో %ూ×% 200–300 మధ్య చేరుకుంది. ఈ క్రమంలో.. ఫరీదాబాద్, గురుగ్రామ్, నుహ్, రోహ్‌తక్, సోనిపట్, రెవారీ, ఝజ్జర్, పానిపట్, పల్వాల్, భివానీ, చర్కీ దాద్రీ, మహేంద్రగఢ్, జింద్, కర్నాల్ జిల్లాల్లో ఆంక్షలు విధించారు. హర్యానాలోని ఎన్‌సిఆర్ జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. జనాలు ఇంట్లో నుండి బయటకు రావడమే కష్టంగా మారింది. గ్రేప్–4ను అమలు చేస్తున్నప్పటికీ పరిస్థితి మెరుగుపడడం లేదు. ఈ క్రమంలో.. వాతావరణం ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు చాలా ప్రమాదకరంగా భావిస్తూ.. పాఠశాలలను ప్రస్తుతానికి మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి

**ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు**

న్యూఢిల్లీ : హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌ని, యూఎస్ కాంగ్రెస్‌ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్‌పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్‌కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు." వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు.అంతకుముందు దీపావళి వేడుకలకు హాజరైన ట్రంప్ మాట్లాడుతూ..కమలా, జోబైడెన్‌లు ఇద్దరూ ప్రపంచ వ్యాప్తంగా, అమెరికాలోని హిందువులను విస్మరించారని, వారు ఇజ్రాయిల్ నుంచి ఉక్రెయిన్ వరకు ఇబ్బందులు కలిగించారని, మేము అమెరికాను బలపరుస్తామని, శాంతిని తిరిగి తీసుకువస్తామని చెప్పారు. "బంగ్లాదేశ్‌లో మొత్తం గందరగోళ స్థితిలో ఉన్న హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలపై దాడి మరియు దోపిడీకి గురౌతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు. రాడికల్ లెఫ్ట్, మత వ్యతిరేక ఎజెండా నుంచి మేము హిందూ అమెరికన్లను రక్షిస్తామని, మీ స్వేచ్ఛ కోసం పోరాడుతామని ట్రంప్ చెప్పారు.

# విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

# బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

**అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు**

న్యూఢిల్లీ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ొ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహరాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

**మూసీ ప్రక్షాళనకు సహకరించండి**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలని సూచించారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో

# మెరుగైన వైద్యం అందించేలా కృషి

- 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను ముందుగా ఆసుపత్రికి వచ్చేలా చూడాలి
- ఎన్.సి.డి సర్వే తీరును ఎం.ఎల్.హెచ్.పిలు పర్యవేక్షించాలి
- టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్.సి.డి సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టీబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ఎం.ఎల్.హెచ్.పిలు ఎన్.సి.డి సర్వే తీరును పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నొస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి తొలి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందించాలని అన్నారు. టీబీ కేసుల నియంత్రణ అంశంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్విన్ ట్రీ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ సందేశంతో

# జంతు దినోత్సవాన్ని జరుపుకున్నారు

**కరీంనగర్ టౌన్, నవంబర్16(ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని వాసుదేవ కాలనీలోని ఆర్విన్ ట్రీ హైస్కూల్లోని విద్యార్థులు జంతు దినోత్సవాన్ని అపూర్వంగా జరుపుకుని, తమ పాఠశాల ఆవరణలో వన్యప్రాణుల సంరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుక యొక్క ఉద్దేశ్యం మన ప్రేమలో జంతువుల ప్రాముఖ్యత, పాత్రను హైలైట్ చేయడం. విద్యార్థులు వివిధ జంతువులు, పక్షులు, కీటకాలు, టార్జాన్ వంటి వేషధారణలతో పాటు వారికి ఇష్టమైన జంతువులను రూపొందించారు. వారి చేతుల్లో ప్రేరణాత్మక నినాదాల బోర్డులను పట్టుకుని వన్యప్రాణుల సంరక్షణ సందేశాన్ని అందించారు. పిల్లలు కూడా జంగిల్ థీమ్ ఆధారిత పాటలపై డ్యాన్స్ చేస్తూ ఆనందించారు. పాఠశాల ప్రాంగణం చాలా చెట్లు పూల మొక్కలతో మినీ ఫారెస్ట్ లాగా అలంకరణ చేశారు. పాఠశాల తాత్కాలిక అడవిలో వివిధ వన్యప్రాణుల బొమ్మలను కూడా ప్రదర్శించింది. పర్యావరణ పరిరక్షణ, జంతువులను కాపాడండి, అడవులను కాపాడండి, జంతువులు మనకు మిత్రులు అంటూ పోస్టర్లు కట్టారు. సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ అంతరించిపోతున్న జీవరాశుల గురించి, మానవ జోక్యం వల్ల పర్యావరణ సమతుల్యత ఎలా దెబ్బతింటుందో వివరించారు. అడవులు అంతరించిపోవడంతో కోతులు, అడవి ఎలుగుబంట్లు, నెమళ్లు తదితర వన్యప్రాణులు ఆహారం వెతుక్కుంటూ మానవ నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని గుర్తు చేస్తూ అడవులను సంరక్షించి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఓసీపీ.3 ఎస్ డి టిబిజికెఎస్ పిట్ కమిటీ ఎంపిక



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకెఎస్) కార్యాలయంలో శనివారం సింగరేణి రామగుండం రెండవ ఏరియా సభ్యుల సమావేశం జరిగింది. సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ రెడ్డి పాల్గొని, సభ్యులందరి సమక్షంలో ఎంపికైన ఓసీపీ.3 ఎస్ అండ్ డి సెక్షన్ పిట్ కమిటీని ప్రకటించారు. కమిటీ గౌరవ సలహాదారులు గా కొప్పుల శ్రీనాథ్, పిట్ కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా గెల్లు సదయ్య, సెక్షన్ ఇంచార్జులుగా ఎ.ప్రవీణ్, ఎ. లింగారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పి.రాజమౌళి, టి. కొమురయ్య, కొత్తపెల్లి రాజేశం, కందుల కుమార్, మంత్రి రవీందర్, బోయిని రాములు, వి.అశోక్, సలహాదారులుగా పి.ప్రభాకర్ రెడ్డి, వెన్నం సురేష్, యస్.బాలరాజు, యన్.రాకేష్ కుమార్, బంగారి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు గా ఓ.రామకృష్ణ, యస్.వెంకటేష్, వి.రాజేశం, టి.తిరుపతి, ఆర్.శ్రీకాంత్ లతో పాటు మరో 10 మందిని ప్రకటించారు.

## యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదు...

- ఎక్సైజ్ ఎస్సై సౌమ్య




**జమ్మికుంట నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటానని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య, కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ, సతీష్ అగ్నిమాపక సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకల్ ఎన్నికల వార్... మస్తుగా దావతుల జోరు...

- అధికార విపక్షాల పార్టీ నేతలు కొందరికి ఎర..!!



**ధర్మారం, నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** గ్రామాలలో స్థానిక ఎన్నికల వేడి మొదలైంది. పాలకవర్గాల పదవి కాలం అయిపోయి సంవత్సర కాలం అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే గ్రామ పంచాయతీలు ఎన్నికలు జరుపుతామని ప్రకటించడంతో గ్రామాలలో ఎన్నికల వేడి జోరుగా మొదలైంది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో అధికార, విపక్ష పార్టీల నుండి గ్రామానికి నలుగురు లేదా ఐదుగురు నేతల వరకు పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటిస్తున్నట్టు సమాచారం. ఆశావహులు వారి వారి క్యాడర్ కు ఇప్పటినుండి క్యాంపులు పెట్టి దావతులు షురూ చేసినట్లు మండలంలో కోడై కూస్తోంది. గ్రామాలలో దావతులకు వచ్చిన కార్యకర్తలు వారికి వారు తమ అభ్యర్థి అప్పుడే గెలిసినంత ఆనందంలో మునిగి తేలుతున్నారు. కొందరైతే మావాడే గెలుస్తుండు అంటూ సవాలు చేస్తున్నారు. ఏది ఏమైనా ధర్మారం మండలంలో ఈ సారి లోకల్ వార్ జర గరం గరంగా నడిసేలా ఉంది అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

## ఎబివిపి నాయకుల ముందస్తు అరెస్ట్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని స్వాతిప్రియ ఆత్మహత్యకి నిరసనగా ఎబివిపి తలపెట్టిన ధర్నా కు బాసరకు తరలి వెళుతున్నట్లు అందిన సమాచారంతో గోదావరిఖని రెండవ పట్టణ పోలీసులు శనివారం విద్యార్థి పరిషత్ పూర్వ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఉదయం నాయకులు ఆకుల శశికుమార్, పోలవేని ప్రశాంత్, ఐలవేని అనీల్ కూమార్, కూమార్ గౌడ్ ల ఇళ్లకు తెల్లవారు జామున వెళ్లి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మూకిరీ రాజు, నాయకులు ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, కె.గట్టయ్య, బి.దేవేందర్, పాషా, వెంకటేష్, యుగంధర్ మాట్లాడుతూ.. బాసర ట్రిపుల్ ఐటీ కాలేజిలో గుండాయిజం నడుస్తుందని, అలాగే ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్ లు ఏబీవీపీ నాయకుల మీద చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తూ, కాలేజి ప్రిన్సిపాల్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## పర్సనల్, సివిల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా పర్సనల్, సివిల్ విభాగం అధికారులతో కార్పొరేట్ యాజమాన్యం శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. సాయంత్రం జరిగిన ఈ కాన్ఫరెన్స్ లో కార్పొరేట్ నుండి జనరల్ మేనేజర్ పర్సనల్ (ఐఆర్ పిఎం) కవితా నాయుడు, జనరల్ మేనేజర్ సివిల్ టి. సూర్య నారాయణ అన్నీ ఏరియాల కాంట్రాక్టర్ ఉద్యోగుల జీతాలు ఖాతాలు, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ కు మార్పిడి స్థితినిపై, కాంట్రాక్టర్ ఉద్యోగుల గైరు హాజరు లేకుండా తీసుకోవలసిన చర్యలు మరియు సంబంధిత విషయాలను చర్చించారు. అలాగే ఏరియాలోని సమస్యలను తెలుసుకొని తగువిధమైన పరిష్కారాలను వివరించారు. ఇక ఏరియా నుండి ఏరియా డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వంశీధర్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## వరి పంట రకాల పరిశీలన...

**జమ్మికుంట నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో రైతులకు కె.వి.కె. క్షేత్రం లో సాగు చేస్తున్న " అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐ ఆర్ ఆర్ ఐ) కు సంబంధించిన 20 వరి రకాల పని తీరుపైన క్షేత్ర దినోత్సవం ను నిర్వహంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు క్షేత్రంలో సాగు చేస్తున్న 20 వరి రకాల పంటకాలం, లక్షణాల గురించి వివరించడం జరిగింది. తదుపరి పొలంలోకి దిగి వివిధ రకాల లక్షణాలు మొక్క ఎత్తు, పిలకల సంఖ్య, చీడ పీడలను తట్టుకునే శక్తి, ఒక గొలుసులో గల గింజల సంఖ్య వంటి లక్షణాలను ప్రయోగ పూర్వకంగా రికార్డ్ చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సేద్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా.ఎల్.మహేష్, పి రాజేష్ ( ఐ ఆర్ ఆర్ ఐ ఫీల్డ్ కో ఆర్డినేటర్), రైతులు, అగ్రికల్చర్ అగ్రి డిప్లొమా విద్యార్థి విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.



# సంపాదకీయం

## ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం.

# తెలుగు చిత్రసీమలో ట్రెండ్ సెట్టర్



**తనకుతానే పోటీగా ఎదిగిన మహోన్నతుడు కృష్ణ**

**మరణించి రెండేళ్లయినా ఆయన జ్ఞాపకాలు పదిలం**

హైదరాబాద్ : తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా పేరున్న నటశేఖ కృష్ణ రణించి రెండేళ్లు పూర్తయ్యాయి. 2022 నవంబర్ 15న పరమపదించారు. ఆయన ఓ ట్రెండ్ సెట్టర్‌గా పేరు సంపాదించారు. తెలుగు చలనచిత్ర సీమలో ఎందరో నటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు, నిర్మాతలు తమదైన ముద్ర వేశారు. వారంతా చిత్రరంగం అభివృద్ధికి దోహదపడ్డారు. చిత్రరంగం నుంచి కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కాయి. అనుబంధ రంగాల్లో ఎందరో ఉపాధి పొందు తున్నారు. ఇలా ఆనాటి నుంచినేటి వరకు చిత్రసీమ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో తమిళనాట స్థిరపడ్డ చిత్రరంగాన్ని హైదరాబాద్‌కు రప్పించే ప్రయత్నంలో అనేకానేకమంది కృషి చేశారు. ఆనాటి సిఎం చెన్నారెడ్డి పట్టుబట్టి వారిని హైదరాబాద్ రప్పించే ప్రయత్నం చేశారు. వారు ఇళ్లు కట్టుకోవడానికి, స్టూడియోలు కట్టుకోవడానికి స్థలాలు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ క్రమంలో చిత్రరంగంలో తనదైన ముద్ర వేసిన కృష్ణ కూడా హైదరాబాద్‌లో పద్మాలయా స్టూడియోస్ నిర్మాణం చేపట్టారు. అలాగే సినిమా రంగంలో ప్రత్యేకించి తనదైన ముద్రవేశారు. ఓ రకంగా చెప్పాలంటూ కృష్ణ సినిమా రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. ఇలా ఓతరానికి చెందిన నటుడిగా కృష్ణ నిలిచారు. అంతే గాకుండా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడు. తొలి 70 ఎంఎం చిత్రం, తొలి జేమ్స్ బాండ్ చిత్రం, తొలి కౌబాయ్ చిత్రం, తొలి ఫుల్ స్కోప్ చిత్రం, తొలి ఈస్ట్ మాన్ కలర్, తొలి డీటీయస్ సినిమా.. ఇలా చెప్పుకుంటే పోతే కృష్ణ సినీప్రస్థానం లో ఎన్నో ప్రయోగాలు చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఇండిస్ట్రీలో నూతన ఒరవడికి ఆద్యుడిగా నిలిచిపోయారు. ఇవాళ ఈ ప్రయోగాలన్నీ కూడా చిత్రరంగంలో పెను మార్పులకు కారణం అయ్యాయి. ఎన్నెన్నో ప్రయోగాలకు తానే ముందు నిలిచిన కారణంగా మరెందరో కృష్ణను అనుకరించారు. అంతే గాకుండా ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకున్నారు. ఇకపోతే కృష్ణలో మరో ప్రత్యేక గుణం ఉంది. సినిమా ప్రివ్యూ చూశాక అది ఆడుతుందో లేదో ఇట్టే చెప్పేశావారట. అందుకే మహేశ్ బాబు తన సినిమాల ఆడుతుందా లేదా అన్నది తండ్రి చెప్పాకనే విడుదల చేశారని అంటుంటారు. కృష్ణకు సినిమా నాడి బాగా తెలుసు. ఏ సమయంలో ఏ సినిమా తీస్తే ఆడుతుందో కూడా తెలుసు. ఎంచుకున్న కథలను కాలనుగుణంగా విడుదల చేసేవారు. ఎంచుకున్న కథలు, సినిమాల నిర్మాణంలో వేదం,ఎందరినో ఆదుకున్న మంచి మనసు కారణంగానే ఆయనొక సూపర్ స్టార్ కాగలిగారు. హీరో కృష్ణగా దాదాపు నాలుగు దశాబ్దాలు వెండితెరను ఏలినప్పటికీ ఎవరికీ ఎలాంటి పోటీ కాలేదు. తనకుతానే పోటీ అన్న విధంగా చిత్రరంగంలో ఎదిగారు. అలా కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయక సేవలు అందించారనే చెప్పాలి. సూపర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన ఆయన సినీ ప్రస్థానం సాహసమే ఊపిరిగా.. ధైర్యమే ఆయుధంగా సాగింది. పౌరాణికం, సాంఘికం, జానపదం, జేమ్స్‌బాండ్ చిత్రాల్లోనే కాదు చారిత్రక నేపథ్య కలిగిన చిత్రాలను సైతం తెరకెక్కిం చారు. వెండితెరపై కృష్ణ సృష్టించిన సంచలనాలకు కొదవలేదు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం కూడా కృష్ణకే చెల్లింది. అలా ఏడాదికి పదికి పైగా సినిమాలు చేసేవారు. ఒక ఏడాది 17 సినిమాల్లో నటించారు. 9 ఏళ్లలో అన్ని పాత్రలు కలుపుకుని 100 సినిమాలు చేశారు. వందవ సినిమాగా వచ్చిన 'అల్లూరి సీతారామరాజు' చలనచిత్రరంగంలో ఓ ప్రభంజనం సృష్టించింది. అప్పటివరకు కృష్ణ నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే,ఈ సినిమా ఒక్కటీ మరో ఎత్తు. సంభాషణలు పలికే తీరు, హావభావాలు ప్రదర్శించే విధానం, ఆహార్యం వంటి విషయాల్లో ఆయన తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అశేష అభిమానులకు దగ్గర చేసింది. 'మోసగాళ్లకు మోసగాళ్లు'తో ఆ లోటును తీర్చేశారు కృష్ణ. అప్పట్లోనే ఈ చిత్రం పాన్ ఇండియా చిత్రంగా పలు భాషల్లో విడుదలైంది. ఇంగ్లీషులో సంచలనం సృష్టించిన మెకానస్ గోల్డ్ చిత్రం స్ఫూర్తితో దీనిని తెరకెక్కించిన తీరు ఇప్పటివీ వండరే. అప్పుడే ఈస్ట్‌మన్ కలర్‌లో దీనిని నిర్మించిన ఘనత కృష్ణకు మాత్రమే దక్కింది. ఇకపోతే గూఢచారి సినిమాలను కూడా తెలుగుసీమకు పరిచయం చేశారు. క్రైమ్ అండ్ థ్రిల్లర్ జోన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కృష్ణ సినిమాలు నిలిచేవి. అప్పటివరకు సాగుతున్న ఒరవడిని అధిగమించి తన సినిమాల్లో వైవిధ్యం చూపించేందుకు ఎంతటి సాహసమైనా చేసేవారు. అలా 'కొల్లేటి కాపురం' సినిమాతో తెలుగు తెరకు ఆర్.ఓ సాంకేతికతనకు పరిచయం చేశారు. 'గూడుపుఠాణి' చిత్రాన్ని మొదటి ఆర్ డబ్ల్యు కలర్‌తో తీశారు. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం 'భలే దొంగలు'. తొలి 70 ఎంఎం సినిమా 'సింహాసనం'. స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి సినిమా ఇది. తొలి ఫుల్‌స్కోప్ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. కృష్ణ నటించిన మల్టీస్టారర్ రికార్డును ఇంతవరకు ఎవరూ అందుకోలేకపోయారు. తన తరం నటులతో మొదలైన ఆయన మల్టీస్టారర్ ప్రస్థానం తన తరువాతి తరం నటులతో కూడా కొనసాగింది. 'మల్టీస్టారర్ మూవీ అంటే ఇలా ఉండాలి' అన్న మార్క్‌ను క్రియేట్ చేశారు. కెరీర్ మొత్తంలో 50 మల్టీస్టారర్స్ చేశారు. కృష్ణ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా 'సింహాసనం'. కుటుంబ బంధాలు, ఆత్మీయత, రక్తసంబంధాలు మేళవించిన సినిమాల్లో ఆయన నటించారు అనడం కంటే జీవించారు. ఇలా అనేకానేక వైవిధ్యమైన పాత్రలతో ముందుకు వచ్చారు కనుకనే కృష్ణకు అభిమానులు ఎక్కువ.

# ఏపీ సీఎం ఇంట విషాదం

**అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి**

**హుటాహుటిన ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు**

అమరావతి : ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. చంద్రబాబు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.

# జగన్ ప్రభుత్వంలో 43 మంది ఆత్మహత్య

**జగన్ హయాంలో రాక్షస పాలన**

**ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**

అమరావతి : జగన్ పాలనలో రాక్షస పాలన సాగిందని, ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. శనివారం ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాకపోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. "1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీ కి వస్తాడా అని ఎదురు చూస్తున్న... పిలిపించండి. 2019-24 వరకు రాక్షస పాలన జరిగింది" అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్ పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5 లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతో పాటు ఏపీ ప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4 లక్షల 54 వేల 706 ఇల్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్లు గ్రాంట్ అయితే.. నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్లు క్యాన్సిర్ చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో కార్తీక శోభ

**భారీగా తరలివచ్చిన భక్తులు**


యాదగిరిగుట్ట : కార్తీక శనివారం పురస్కరించుకుని యాదాద్రి లక్ష్మినరసింహ స్వామి ప్రధానాలయం, అనుబంధ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ సాగుతున్నది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయ తిరువీధులు, ముఖ మండపం, క్యూ కాంప్లెక్, క్యూ లైన్లు భక్తులతో నిండి పోయాయి. కార్తీకమాసం సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. శివాలయంలో శివుడికి దీపారాధన, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ చేశారు. అనంతరం తూర్పుకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం సాగుతున్నది.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్ : శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# కృష్ణుడు అంటే... ప్రేమతత్వం

తిరుమల : కృష్ణుడి జీవితమే ఒక మానవ జీవన అనుభవసారం.. మూర్తీ భవించిన వ్యక్తిత్వ వికాసం..శ్రీకృష్ణుని రూపం నల్లనిది.. మనసు మాత్రం వెన్న పూసలా తెల్లనిది.. దేనికీ భయపడని వ్యక్తిత్వంతో చేపట్టిన ప్రతీ పనిలోనూ విజయం సాధించాడు.. నమ్మిన వారికి కొండంత అండగా నిలిచాడు. అసలు కృష్ణుడంటేనే అలౌకిక ఆనందానికి ప్రతిరూపం.. సచ్చిదానంద రూపం.. సత్‌చిత్ ఆనంద స్వరూపం.. పాపాల్ని నాశనం చేసేదే కృష్ణ తత్వం.. కృష్ణుడి పేరు తలుచుకుంటేనే అమరత్వం సిద్ధిస్తుంది.. జవసత్వాలు ఉట్టి పడతాయి.. కృష్ణ నామం కర్ణపేయంగా ఉంటుంది... పురాణాలలోను, తాత్విక గ్రంథాల లోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, ఆచార పూజా సాంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా భావిస్తుంటారు, చిత్రీకరిస్తుంటారు. చిలిపి బాలునిగాను, పశువులకాపరిగాను, రాధా గోపికా మనోహరునిగాను, రుక్మిణీ సత్యభామాది అష్టమహిషుల ప్రభువుగాను, గోపికల మనసు దొచుకున్న వాడిగాను, యాదవరాజుగాను, అర్జునుని సారథియైన పాండవ పక్షపాతిగాను, భగవద్గీతా ప్రబోధకునిగాను, తత్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, చారిత్రిక రాజనీతిజ్ఞునిగాను ఇలా బహువిధాలుగా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం చిత్రీకరింపబడినాయి. కాని ఆ శ్రీకృష్ణుని గురించి ఇంకా ఎన్నో విశేషాలు తెలుసుకోవలసినవి మిగిలిపోతూనే ఉంటాయి, ఉన్నాయి.వెన్న ముద్దల దొంగ...ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగిలిస్తూ వెన్న దొంగగా ముద్రవేసుకున్నాడు. అలా వెన్న ముద్దల దొంగతనంలో మానవులకు అందని దేవరహస్యం ఉందట. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెపుతుంటారు మన పెద్దలు.కృష్ణ తత్వం చదివిన వారికి నిజమైన ప్రేమ తత్వం తెలుస్తుంది. కాలానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ధరిస్తాడు...కన్నయ్య వేణువును విడిచిపెట్టి క్షణం కూడా ఉండలేదు. వేణువు, మాధవుల అనుబంధం ఎంత గొప్పదంటే... చివరకు గోపికలు కూడా వేణువును చూసి అసూయపొందారు. కన్నయ్య తమ కన్నా వేణువునే ఎక్కువగా ఆదరిస్తున్నాడని అలిగారు. వాళ్ళందరు కలిసి వేణువుని అడిగితే ఇలా అందట... 'నన్ను నేను గోపయ్యకు అర్పించుకున్నాను.



ఆధ్యాత్మికం

## ప్రత్యేక శ్రద్ధాసక్తిని కనబరిస్తేనే

# ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

### - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిస్థితులను విద్యార్థులనడిగి తెలుసుకుని పాఠశాల ప్రాముఖ్యతను తెలిపారు.విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల మైదానాన్ని బాగుచేయిస్తానని హామీ ఇచ్చారు.తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులకు పాఠాలు కూడా బోధించారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ....విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధాసక్తి కనబరిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, విద్యార్థులు గణితంపై ఆసక్తిని కనబర్చేందుకు ఉపాధ్యాయుల కృషి చాలా అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నారని, తాను కూడా ప్రభుత్వ బడిలోనే చదివానని ఎమ్మెల్యే కవ్వంపల్లి గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కమార్, ఎస్.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు

### - భవిష్యత్తులో మరిన్ని విజ్ఞాన సందర్శనల నిర్వహణకు ప్రణాళిక
### - విజ్ఞాన సందర్శనకు వెళ్లి వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ- హబ్, టీ వర్క్స్ లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన




**ముత్తారం.నవంబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దరియాపూర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు 010 సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో 010 సాధించే ఉపాధ్యాయ సంఘాలకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ నిరసనలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శాంతి, చైతన్య, అశోక్, సునీత, స్వర్ణలత, నిర్మల, తదితరులున్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వేపై ఎంపిడిఓ ప్రత్యేక సమావేశం



**ముత్తారం.నవంబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సురేష్ శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమగ్ర సర్వే చేపడుతున్న నేపథ్యంలో ఇంటికి కోడ్లు సరిగ్గా వేసేందుకు ఈ సమావేశాన్ని చేపట్టి పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎపిఓ పద్మ,కార్యదర్శులు సంధ్య, రవీందర్, రాజేందర్, నరేష్, అంజలి, బద్రు నాయక్, మల్లేశ్వరీ తదితరులున్నారు.

# ఎల్ఓసి అందజేత



**ముత్తారం.నవంబర్.16.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నాడు.కాగా 2.50లక్షల రూపాయల విలువజేసే ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎల్ఓసిని బాధితుని కుటుంబ సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకుడు అందజేశారు.సిఎంఆర్ఎఫ్ నుంచి 2.50 లక్షల విలువజేసే ఎల్ఓసిని మంజూరు చేయించిన మంత్రికి ఈ సందర్భంగా బాధితుడు,అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏ ఓ మహేష్‌ని సత్కరించిన వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి

**ఎండపల్లి, నవంబర్ 16(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిశాలపేట గ్రామ వరి దాన్య కేంద్రాన్ని నూతన ఏ ఓ కామల్ల మహేష్, ఏ ఈ ఓ బలిజపెల్లి సందీప్ శనివారం తనిఖీ చేశారు. మండలంలో బాధ్యతలు స్వీకరించి మొదటి సారి వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన ఏ ఓ కామల్ల మహేష్ ని తాజా మాజీ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సామ ఎల్లారెడ్డి, వన్నెల నరసింహారెడ్డి, జెల్ల శ్రీనివాస్, మెరుగు మహేందర్, చింతకింది పోచయ్య, వీరగోని సంతోష్, నాగుల శివ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన సింగరేణి అధికారులు




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా అధికారులు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఎస్.ఓటూ జీఎం ఎం.రాముడు ఎమ్మెల్యేనుకలిసి శాలువా కప్పి,మొక్కనుఅందజేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సింగరేణి అధికారులతో మాట్లాడుతూ.. రామగుండము నియోజక వర్గం ప్రాంతంలో సింగరేణి చేపడుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు.

## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి అధికారులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను, సింగరేణి రామగుండం రెండవ ఏరియా అధికారులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఎస్.ఓ టూ జీఎం ఎం.రాముడు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.ఎ.ఎస్ ను కలిసి, శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం కలెక్టర్‌తో సింగరేణి జీఎంలు మాట్లాడుతూ.. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాదనకు సంభంధించిన అంశాలు, భూసేకరణ, ఇతర అంశాలపై చర్చించారు. ఇక వారివెంట సంస్థ సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత ఉన్నారు.


# బడుగుల హక్కులకై పోరాటం

### - ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగుల హక్కులకై పోరాటం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి అవకాశాలను కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18న జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ ఈనెల 19,20 తేదీలలో జిల్లాల్లో అన్ని మండలాల తహసిల్దార్లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని, ఆత్యాధునిక వసతులతో ఉచిత వైద్యం, పనికి తగ్గ వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదుల ఇల్లు, అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఆవునూరి సతీష్ మహారాజ్, క్యాదసి రమేష్ , మాతంగి రేవంత్, ఎండీ అశ్రఫ్, ఏదుల్ల ప్రవీణ్, శనిగరపు కృష్ణ, దేవేందర్, ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరన పలువురు బిఆర్ఎస్ నాయకులు



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ పట్టణంలోని బిఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు మహ్మద్ మజీద్ అలీ, నాయకులు షేక్ గౌస్, ఎండీ హుస్సేన్, షకీల్, ఎండీ అయూబ్, ఇషాక్, షబ్బీర్, రహీం, కరీం. జునైద్, సలీం, ఖలీం, ఎండీ షాహబాజ్, ఫిరోజ్, అబ్దుల్ బారీ, అజ్మత్, ఆదిల్ కాంగ్రెస్ లో చేరగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు జాప ప్రశాంత్ రెడ్డి, మాచర్ల ఆంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

# రెడ్డిపల్లిలో గంజాయి స్వాధీనం..

## - సరఫరా చేస్తున్న ఇద్దరూ యువకులు అరెస్ట్

**వీణవంక నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** బొంగొని పవన్ సాయి, బుర్ర శ్రీనాత్ అనే ఇద్దరు యువకులు మద్యం త్రాగడం, సిగరెట్లు త్రాగడం, గంజాయి త్రాగడం లకు అలవాటు అయ్యి, వారికీ మద్యం త్రాగుటకు జల్సాలకు డబ్బులు లేక సులువైన మార్గాల ద్వారా డబ్బు సంపాదించి వారి అవసరాలు తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో గంజాయి ఎక్కడైనా తక్కువ దరకు కొని, బహిరంగ మార్కెట్ లో అధిక దరలకు అమ్ముదామని నిశ్చయించుకున్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బొంగొని పవన్ సాయి, మిర్యాల రంజిత్ రెడ్డి లను గంజాయితో పోలీస్ వారు పట్టుకోగా, క్రైమ్ నెంబర్ 70/2023 ప్రకారం వీణవంక పోలీస్ స్టేషన్ కేసు కాగా, జైలు కు వెళ్లి వచ్చినాడు. మహారాష్ట్రలోని బల్లర్శలో గంజాయి విరివిగా ఎంత అంటే అంతా చాలా తక్కువ ధరకు దొరుకుతుందనీ, బల్లార్షా వెళ్లి పోయి కొనుక్కుని వచ్చి అమ్ముకుంటే వచ్చే లాభాలతో మనం మద్యం త్రాగుచూ జల్సాలు చేసుకుందామని నిశ్చయించు కున్నారు. ముందుగా అనుకున్న విదంగా తేది.14.11.2024 రోజున ఉదయం ఇద్దరు కలిసి జమ్మికుంట నుంచి బల్లర్శకు రైలులో వెళ్లి, అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద 1.135 కిలోల గంజాయి దాని విలువ సుమారు 22,000 గలది కొనుగోలు చేసి, రైలు లో జమ్మికుంట కు సాయంత్రం తిరిగి వచ్చి, నిన్న నర్సింగాపూర్‌లో మద్యం త్రాగే సమయంలో శ్రీనాథ్‌కు కాలికి గాయం కాగా, వారిద్దరూ పవన్ సాయి ఇంటికి వెళ్లి బస చేసి శుక్రవారం మద్యాహ్నం పూట, శ్రీనాత్ కలిసి బలార్షా నుంచి తెచ్చిన



గంజాయి గల ప్లాస్టిక్ కవర్ ను బండి ప్యాకెట్ లో పెట్టుకుని, గంజాయి కోర్కల్ గ్రామంలో అమ్ముదా మనుకుని, ఘన్ముక్ల నుంచి బండిపై, కోర్కల్ వెళ్తున్న క్రమంలో రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల వద్దకు చేరుకోగా పోలీసులు వారిని అదుపులో తీసుకున్నట్లు జమ్మికుంట సిఐ వరగంటిరవి, వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# క్షయ వ్యాధితో బాధపడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి..

**హుజురాబాద్ నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** క్షయ నివారణ విభాగం, టీబి అలర్ట్ ఇండియా -ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారం తో చెల్పూర్ పి హెచ్ సి వైద్యాధికారి ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పి హెచ్ సి సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది చెల్పూర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్ అన్నారు. ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వాడ సబ్ సెంటర్ డాక్టర్ జరీనా,హుజురాబాద్ టియు ఎస్ టి ఎస్ శ్రీనివాస రెడ్డి,హెల్త్ సూపెర్వైజర్ సమ్మయ్య, సత్యం,నిశాంత్, టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష్య సాధనకు ప్రణాలికలు సిద్ధం చేయాలి

## - సింగరేణి జీఎం బి.వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా కార్యాలయంలో శనివారం బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలపై ఏరియా అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరియా ముఖ్య అధికారులు పాల్గొని ముందుగా, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసిపి-త్రీ ప్రాజెక్టు, వకీల్ పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పని తీరు, విడి బాగాలు, పని స్థలాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఏరియా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం ఏం.రాముడు, ఒసిపి-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డీజిఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, డీజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఒసిపి-3 మేనేజర్ భారత్ కుమార్, డీజీఎంలు విజయ కుమార్, జనార్ధన్, ఎస్ఇ సిహెచ్పీపీ సదానందం, ఎస్ఇ పర్చేజ్ పండరీనాధ్, ఎస్ఇ పవర్ సిస్టమ్ నర్సింహులు, వకీల్ పల్లి గని మేనేజర్ రవికిరణ్, సీనియర్ ఎస్టేట్స్ ఆధికారి జే.సునీత, వరప్రసాద్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల ధాన్యం కేంద్రాన్ని సందర్శించిన ఏ ఓ మహేష్



**ఎండపల్లి, నవంబర్ 16(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం వ్యవసాయ అధికారి మహేష్ ఏ ఈ ఓ సందీప్ లు గోడిశాలపేట, ముంజంపల్లి, మారేడుపల్లిలోని వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏ ఓ మహేష్ మాట్లాడుతూ... రైతులు, తప్ప, తాలు తదితర నాణ్యత ప్రమాణల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ధాన్యం మద్దతు దరకి మాత్రమే అమ్ముకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని మల్లేశం, దేవేందర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వేగవంతంగా సమగ్ర సర్వే



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లివారి స్థితిగతులను అడిగి తెలుసు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్, రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ముత్తారం.నవంబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రానికి చెందిన కోలేటి శంకరయ్య,అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అల్లంల ఐలయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# రైల్వే ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన మజ్దూర్ యూనియన్..



**జమ్మికుంట నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** ఉప్పల్ ఎల్ సి గేట్ నం.13 దగ్గర విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన టి.ఆర్.డి ఉద్యోగి, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సభ్యుడు రంపీస శివ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎస్ సి ఆర్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సి.హెచ్. శంకర్ రావు ఆదేశాల మేరకు జమ్మికుంట బ్రాంచ్ నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, ఈరోజు. రూ.50 వేలు అందిచడం జరిగింది. అంత్యక్రియల నిమిత్తం సీసీఎస్ యాజమాన్యం రూ. 10 వేలు అందజేశారు. సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్, శివ కుమార్ కుటుంబానికి, మజ్దూర్ యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ బ్రాంచ్ కాజీపేట సెక్రెటరీ ఇల్లెందుల రాజేందర్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ ఉప్పల రాజయ్య, కార్యదర్శి బచ్చలి.శ్రీనివాస్ బ్రాంచ్ ట్రెజరర్ ఎ.సాంబరాజు వైస్ చైర్మన్ జి క్రాంతి కుమార్ అసిస్టెంట్ సెక్రెటరీ బి మొండయ్య బ్రాంచి కోకన్వీనర్ ఎస్ ప్రవీణ్ నాయకులు ఎన్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి హైస్కూల్లో యాంటీ డ్రెగ్స్ పైన అవగాహన సదస్సు




**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వ భారతి హై స్కూల్ నందు యాంటీ డ్రగ్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి రామకిషన్ రాజు మరియు కమలాపూర్ సిఐ హరికృష్ణ పాల్గొనడం జరిగింది. ఎంఈఓ రామ కిషన్ రాజ్, సిఐ హరికృష్ణ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ పైన వారి సూచనలు సలహాలు అందించడం జరిగింది, విశ్వభారతి హై స్కూల్లో యాంటీ డ్రగ్స్ పైన నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం చేశారు. ఈ అవగాహన సదస్సులో విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ మధు బాబు మరియు ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రవీణ్ ,అరుణ, రూప,రాజ్ కుమార్, ప్రవళిక మరియు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## అట్రాసిటీ కేసు విచారణ చేపట్టిన ఏసిపి



**జమ్మికుంట నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట, నగురం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత ను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఏసిపి విచారణ చేపట్టారు. అలాగే మండలంలోని నగురం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతి ల పై ఫిర్యాదు చేయగా శనివారం ఏసీపి గ్రామంలో విచారణ చేపట్టారు

# స్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహణ

## - పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి





**కరీంనగర్ టౌన్, నవంబర్16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు కరీంనగర్ రూరల్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల యందు ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. వాహన తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని ఉపయోగించాలన్నారు. దీని వలన పాత నేరస్థులు పట్టుబడుటకు వీలుంటుందన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రార్ధనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా మరియు అవి పని చేసేలా చూసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఇతర అనేక అంశాలపై చర్చించారు.చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. మోసపూరిత నేరాలకు పాల్పడి నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలద నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ మరియు బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే రూరల్ డివిజన్ నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సిబ్బందిని కేటాయించాలన్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్.సి., ఎస్.టి. కేసులు, పోక్సో కేసులపై సమీక్షించారు. అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం రవాణా , పేకాట వంటి వాటిని నివారించుటకు ఉక్కుపాదం మోపాలన్నారు. చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకటరమణ, డివిజన్ కి చెందిన ఎస్.హెచ్.ఓ. అధికారులైన ఇన్స్పెక్టర్లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడు

## - ఉద్యోగం సాధించిన యువకునికి నగదు అందజేత - రేండ్ల శారద-కుమార స్వామి దంపతులు అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం కల్వచర్ల చెందిన పందిళ్ళ శ్రీధర్ కు 5 వేల రూపాయల నగదును రేండ్ల శారద-కుమార స్వామి దంపతులు అందజేశారు.గత 30 సంవత్సరాలుగా క్షవర శాల నడిపించుకుంటూఉన్నారు . ఆర్థిక పరిస్థితి బాగోలేకుండే అలనాటి పరిస్థితుల నుంచి పట్టుదలతో చదివి పందిల్ల శ్రీధర్ ఇటీవల గ్రూప్ 4 పరీక్షలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించగా శనివారం రేండ్ల శారద కుమారస్వామి వారి స్వగృహంలో కలసి వారిని శాలువాతో సన్మానించి 5000/- ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ ఉన్నంత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపన ఒకవైపు క్షవర శాల చేస్తూనే మరోక వైపు పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగానికి చదువుకొని ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. పందిల్ల శ్రీధర్ మన యువకుడు కష్టపడి ఉన్నంత విద్య నభ్యసించి ఇటీవల గ్రూప్ 4 పరీక్షలో సత్తా చాటి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వంగా ఉందని అన్నారు. శ్రీధర్ చిన్నప్పటి నుంచె ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొండు ఆర్థికంగా కూడా ఎన్నో కష్టాలు అనుభవించుకుంటూ కూడా కష్టపడి చదివి ఈరోజు ఈ గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం మామూలు విషయం కాదు. తన కష్టానికి ఫలితం ఈరోజు దక్కిందని నేను అనుకుంటున్నానని మరెన్నో అవరోధాలు అధిగమించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రేండ్ల కుమారస్వామి దంపతులు అన్నారు. కల్వచర్ల యువతకు శ్రీధర్ స్ఫూర్తినిచ్చాడని గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నంత చదువులు అభ్యసించే యువతి యువకులు చెటడు వ్యసనాలకు బానిసలు కాకుండా పట్టుదలతో ఉన్నంత ఉద్యోగాలు సాధించి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆకాంక్షించారు. శ్రీధర్కు ఆర్థికంగా గాని, పరోక్షంగా గాని, ప్రత్యక్షంగా గాని ఎలాంటి సాయం చేయడానికి అయినా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ముందుంటామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, తోట గోపాల్, సైడ్ల సత్యనారాయణ, రాపెల్లి సాయిరెడ్డి, ఉధరి మల్లమ్మ, వేగొలపు లక్ష్మి, నిమ్మది నరేష్, ఎనగందుల సదాశివం, మేర రాజమ్మ, కట్ట సత్యనారాయణ గో చారి, రాపెల్లి లింగయ్య, గొల్లపల్లి యూత్ అధ్యక్షుడు సూర్యం యాదవ్, బూడిద సంపత్, మరియు తదితరులు పాల్గొన్నారు...

# భారతీయ సనాతన ధర్మంలో భాగమే గోదావరి హారతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథనిలో ప్రతి ఏటా నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమం 18వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించనున్న దృష్ట్యా ఈరోజు మంథనిలో ఆహ్వాన సమితి సభ్యులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మంలో భాగమే గోదావరి హారతి అని వేద కాలం నుండి నదిని దేవతగా కొలిచే పరంపర భారతీయ సాంస్కృతిక జీవన విధానం లో అంతర్భాగమని అని కొనియాడారు. దురదృష్టవశాత్తు మహమ్మదీయులు, బ్రిటిష్ వాళ్ల కబంధ హస్తాల్లో దేశం బంది అయిన వందల సంవత్సరాలు మన ధార్మిక సాంస్కృతిక జీవన విధానాన్ని విచ్చిన్నం చేశారని అన్నారు. సోమవారం సాయంత్రం నిర్వహించే మహా హారతి కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో క్యాతం వెంకటరమణ తో పాటు ఆహ్వాన సమితి సభ్యులు కొత్త శ్రీనివాస గుప్తా, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, మేడగోని రాజమౌళి గౌడ్, పార్వతి టీచర్, రామడుగు మారుతి, నాంపల్లి రమేష్, బోయిని నారాయణ, మాడిశెట్టి సుదర్శన్, బొల్లంపల్లి లక్ష్మణ్, అన్నపూర్ణ, ఉష ,బండారి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కనకయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

## - గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్

**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూరులో గురువారం తాటి చెట్టు పైనుండి కింద పడి మృతి చెందిన గీత కార్మికుడు ముడగాని కనకయ్య కుటుంబాన్ని కరీంనగర్ జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్గొండ తిరుపతి గౌడ్ పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. కనకయ్యకు బార్య, ముగ్గురు కూతుర్లు,ఒక కుమారుడు ఉండగా కల్లు గీత వృత్తితో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని ,కనకయ్య మృతితో ఆకుటుంబ పరిస్థితి అందకారంగా మారిందని ప్రభుత్వం కనకయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల రాములు, మానకొండూర్ మండల నియోజకవర్గ ఇన్చార్జ్ గోపగోని నవీన్ గౌడ్, సంఘం మండల అధ్యక్షుడుమూడగోనిఅనిల్గౌడ్,పంజాలసదానందం,పప్పుసంపతిగౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు

## - హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మీడియా కన్వీనర్ మాట్లా దినేష్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ కమలాపూర్ మండల కేంద్రంలోని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మీడియా కన్వీనర్ మాటల దినేష్ మాట్లాడుతూ,సమాజంలోని ఆర్థిక,రాజకీయ,సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ.. మంచి చెడులను ఎత్తి చూపి,ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే సమాజంలో జరుగు తున్నటువంటి అన్యాయాలను అక్రమాలను ధైర్యంగా ఎత్తిచూపుతూ సమాజం కోసం పాటుపడుతున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు. ఒడిదడుగులకు బెదరకుండా నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు. ప్రభుత్వ బాధ్యతలను గౌరవంగా గుర్తుచేస్తూ ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాజహితం కోసం పనిచేస్తున్న సమాజం కోసం పాటుపడుతున్న పాత్రికేయ మిత్రులందరికీ ప్రభుత్వము అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

# సింగరేణి ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలి

## - రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికులకి సింగరేణి ప్రభావిత ప్రాంతానికి చెందిన ప్రజలకి, యువకులకి 70% ఉద్యోగా అవకాశం ఇవ్వాలని రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేసారు . ఇక్కడ పని చేస్తున్న కంపెనీలు స్థానికులకి అవకాశం ఇవ్వకుండా వివిధ ప్రాంతాలకి, వివిధ రాష్ట్రాలకి చెందిన వారిని తీసుకువచ్చి కంపెనీలని నడుపుతున్నారని అన్నారు. ఇక్కడ సింగరేణిలో స్థానికులకి జరుగుతున్న అన్యాయాలా గురించి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఇప్పటికైనా స్థానికులకి 70% అవకాశాన్ని కల్పించాలని లేకుంటే పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన క్యాంపుల్లో ధర్నాలు చేపడతమని రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ హెచ్చరించారు.

# అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య.



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం వకీల్ పల్లెకు చెందిన మోత్కూరి శ్రీనివాస్ (55) అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్లోని ఒక ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. అతని ఆరోగ్యం కుదుటపడకపోవడంతో కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముల్కపల్లి ఎల్లమ్మ గుడి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం సాయంత్రం శ్రీనివాస్ బయటికి వెళ్ళాడు. కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరకకపోవడంతో శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ములకలపల్లి ఎల్లమ్మ గుడి వద్ద శవమై కనిపించాడు. కమాన్ పూర్ ఎస్ ఐ కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం..

## మన సాంస్కృతిక వైభవాన్ని నిలబెడతాం

## మంత్రి కందుల దుర్గేష్ వినతి

**అమరావతి, నవంబర్ 16(ది క్రైమ్ న్యూస్):** 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు విచ్చేసిన తెలుగువారికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల తరపున మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆంధ్ర కళా వేదిక ఖతార్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సుపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషను కాపాడుకుంటాం.. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని నిలబెడుతాం అంటూ సదస్సులో చేస్తున్న ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తుందన్నారు. విదేశాల్లో ఉంటూ తెలుగు భాష మీద మక్కువతో చేస్తున్న కార్యక్రమాలు అందరికీ మార్గదర్శకం అన్నారు. అయితే, 9వ పర్యాయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వించదగ్గ అంశం అని రాష్ట్ర పర్యటన, సినిమాటోగ్రాఫి మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన తెలుగువారు అందరు ఒకే వేదికపై నిలబడి తెలుగు భాషను కాపాడుకుంటాం.. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని నిలబెడుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తెలుగు భాష పట్ల ఆసక్తి కనబర్చాలని సూచించారు.

# లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై

# ట్రాఫిక్ నియంత్రణతో పాటు రద్దీని తగ్గించవచ్చు

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్), నవంబర్ 16:** హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్డిసిఎల్) లింక్ రోడ్ల నిర్మాణంలో భాగంగా 29 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫాక్స్ సాగర్ - రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా లింక్ రోడ్డు పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో కలిసి ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ లింకు రోడ్ల నిర్మాణంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు సమీప ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి. ఈ లింకు రోడ్ల పనులలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు ఇస్మాయిల్, హెచ్ఆర్డిసిఎల్ సీఈ శ్రీనివాస్, ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డిసిఎల్ అధికారులు జెరెమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం...



**జమ్మికుంట నవంబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని జమ్మికుంట ప్రెస్ క్లబ్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాత్రికేయుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే .రాజేంద్రప్రసాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్ లు మాట్లాడుతూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉంటున్న జర్నలిస్టులు అనేకమంది కుటుంబాలను వదిలేసి వార్త సేకరణ ధ్యేయంగా అనేక ఒడిదొడుకులు, కష్టాలు ఉన్నా కానీ పేద ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో పత్రిక రంగాన్ని ఎంచుకున్న అనేకమంది సీనియర్ పాత్రికేయులు సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్ జిల్లా నాయకులు అరికిల్ల భానుచందర్, మహమ్మద్ ఖాజా ఖాన్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కె.వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి

### గుండె సంబంధిత సమస్యలతో చికిత్స పొందుతూ మృతి



**అమరావతి, నవంబర్ 16:** ఏపీ సీఎం చంద్రబాబునాయుడి సోదరుడు, సినీ నటుడు నారా రోహిత్ తండ్రి.. రామ్మూర్తి నాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. 1994లో తెదేపా నుంచి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రామ్మూర్తి నాయుడికి భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, గిరీశ్ ఉన్నారు. చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్ తన కార్యక్రమాలను రద్దు చేసుకొని ఇవాళ ఉదయమే హైదరాబాద్ చేరుకున్నారు. దిల్లీలో ఉన్న సీఎం చంద్రబాబు మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు."నా తమ్ముడు, చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మమ్మల్ని విడిచి వెళ్లిపోయాడని బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నాను. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవలు అందించిన నాయకుడు. మా నుంచి దూరమై మా కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం 5 గంటలకు ప్రత్యేక విమానంలో రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని రేణిగుంటవిమానాశ్రయానికి తీసుకువెళ్లనున్నారు. అక్కడి నుండి నారావారిపల్లికి తరలిస్తారు. ఇదిలా ఉండగా రామ్మూర్తి నాయుడు గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆసుపత్రిలో చేర్పించగా మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. 1994 నుండి 1999 వరకు రామ్మూర్తి నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయనకు భార్య ఇందిర, ఇద్దరు కుమారులు ఉన్నారు. రామ్మూర్తి నాయుడు తిరుపతి ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఆసమయంలో నాటకాలపై ఉన్న ఆసక్తితో స్నేహితులతో కలిసి నాటకాలు వేసేవారు.ఆతర్వాత కాంట్రాక్టర్‌గా పనిచేశారు. అనంతరం చంద్రబాబుకు రాజకీయాల్లో అండగా ఉండేవారు. 1992లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. అకస్మాత్తుగా ఆయన చనిపోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

# బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి

### ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 16:** హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌ని, యూఎస్ కాంగ్రెస్‌ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్‌పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్‌కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు." వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు.అంతకుముందు దీపావళి వేడుకలకు హాజరైన ట్రంప్ మాట్లాడుతూ.. కమలా, జోబైడెన్‌లు ఇద్దరూ ప్రపంచ వ్యాప్తంగా, అమెరికాలోని హిందువులను విస్మరించారని, వారు ఇజ్రాయిల్ నుంచి ఉక్రెయిన్ వరకు ఇబ్బందులు కలిగించారని, మేము అమెరికాను బలపరుస్తామని, శాంతిని తిరిగి తీసుకువస్తామని చెప్పారు. "బంగ్లాదేశ్‌లో మొత్తం గందరగోళ స్థితిలో ఉన్న హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలపై దాడి మరియు దోపిడీకి గురౌతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు. రాడికల్ లెఫ్ట్, మత వ్యతిరేక ఎజెండా నుంచి మేము హిందూ అమెరికన్లను రక్షిస్తామని, మీ స్వేచ్ఛ కోసం పోరాడుతామని ట్రంప్ చెప్పారు.



## సంగారెడ్డి గురుకుల పాఠశాలలో

# విద్యార్థిని మృతి..

### ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

**సంగారెడ్డి, నవంబర్ 16, (ది క్రైమ్ న్యూస్):** ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి గురుకుల పాఠశాలలో స్వాతి అనే విద్యార్థిని 9వ తరగతి చదువుకుంటుంది. స్వాతి స్వస్థలం లింగంపల్లి. అయితే ఇవాళ ఉదయం గదిలో నుంచి స్వాతి ఎంతకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి విద్యార్థులు గురుకుల సిబ్బందికి తెలియజేశారు. దీంతో సిబ్బంది వచ్చి చూడగా స్వాతి ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. దీంతో గురుకుల సిబ్బంది, వెంటనే పోలీసులకు, స్వాతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి కుటుంబ సభ్యులు, పోలీసులు చేరుకున్నారు. స్వాతి మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. స్వాతి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, చంపేశారని ఆరోపించారు. స్వాతి కుటుంబ సభ్యులకు పోలీసులు ఆందోళన విరమించాలని కోరగా న్యాయం జరిగేంత వరకు స్వాతి మృత దేహాన్ని కదలించేది లేదని తేల్చి చెప్పారు.ఈ ఘటనపై సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య మాట్లాడుతూ.. గురుకులంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థిని ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందని అన్నారు. ఘటన సమయంలో హాస్టల్ వార్డెన్ లేదనే విషయం విద్యార్థులు చెబుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థిని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని, స్వాతి ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. విద్యార్థిని కొంచం డిప్రెషన్ లో ఉన్నట్టు తెలుస్తోందన్నారు. విద్యార్థిని మృతి కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్నామన్నారు. స్వాతి గదిలో వెళ్లి ఊరి వేసుకుంది.. అయితే ఆ సమయంలో తోటి విద్యార్థినులు ఎక్కడ వున్నారనే దానిపై ఆరా తీస్తునారు. హాస్టల్ వార్డెన్ లేదని విద్యార్థినిలు తెలిపారు.. అయితే వార్డెన్ గురుకుల బాధ్యతలు ఎవరికి అప్పగించారు? అనే దానిపై ఆరా తీస్తున్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

### రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
### రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
### పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
### పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు.పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %ఱూజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# తీవ్ర వాయు కాలుష్యంతో హర్యానాలో పాఠశాలు మూసివేత

### 5వ తరగతి వరకు మూతపడ్డ పాఠశాలలు

**న్యూఢిల్లీ, (ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీని వణికించిన తీవ్ర వాయు కాలుష్యం.. ఇప్పుడు హర్యానాకు చేరింది. హర్యానాలో కాలుష్య విధ్వంసం సృష్టించింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం 5వ తరగతి వరకు పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పాఠశాలలు మూతపడనున్నాయి. కేవలం ఆన్‌లైన్ తరగతులు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లకు లేఖ రాసింది. ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో తీవ్రమైన ఏక్యూఐ స్థాయిలు.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రస్తుత పరిస్థితిని సంబంధిత డిప్యూటీ కమిషనర్ అంచనా వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని లేఖలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులను నిర్వహించడానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు. పాఠశాలల మూసివేతపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లు నిర్ణయం తీసుకోవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహిపాల్ దండా తెలిపారు. హర్యానాలోని ఎనిమిది నగరాల్లో ఏక్యూఐ దారుణంగా ఉంది. భివానీ అత్యంత కలుషితంగా మారింది. భివానీతో పాటు, బహదూర్‌ఘర్, సోనిపట్, జింద్, రోహ్‌తక్, కైతాల్, కర్నాల్, గురుగ్రామ్‌లలో గాలి అత్యంత దారుణ స్థితి ఉంది. అలాగే.. రాష్ట్రంలోని 10 నగరాలలో200-300 మధ్య చేరుకుంది. ఈ క్రమంలో.. ఫరీదాబాద్, గురుగ్రామ్, నుహ్, రోహ్‌తక్, సోనిపట్, రెవారీ, ఝజ్జర్, పానిపట్, పల్వాల్, భివానీ, చర్కి దాద్రీ, మహేంద్రగఢ్, జింద్, కర్నాల్ జిల్లాల్లో ఆంక్షలు విధించారు. హర్యానాలోని ఎన్‌సిఆర్ జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. జనాలు ఇంట్లో నుండి బయటకు రావడమే కష్టంగా మారింది. గ్రేప్-4ను అమలు చేస్తున్నప్పటికీ పరిస్థితి మెరుగుపడడం లేదు. ఈ క్రమంలో.. వాతావరణం ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు చాలా ప్రమాదకరంగాభావిస్తూ..పాఠశాలలనుప్రస్తుతానికిమూసివేయాలనిప్రభుత్వం నిర్ణయించింది.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

### అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు

**న్యూఢిల్లీ, (ది క్రైమ్ న్యూస్):** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ౌ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# వ్యాపారం

## మీ అమ్మాయిల బంగారు జీవితం కోసం.. బెస్ట్ పెట్టుబడి ప్లాన్స్ ఇవే..



ఆడ బిడ్డలున్న పేరెంట్స్ వారి భవిష్యత్తు కోసం నిత్యం ఆలోచిస్తుంటారు. పెళ్లి కోసమో, ఉన్న విద్య కోసమో డబ్బులు సేవింగ్స్ చేస్తుంటారు. అయితే ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పలు రకాల ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌ను అందిస్తోంది. వీటివల్ల ప్రతీ నెల కొంత మొత్తం పెట్టుబడిగా పెంటుకుంటూ వెళితే.. మెచ్యూరిటీ సమయానికి భారీగా రిటర్న్స్ పొందే అవకాశం కల్పిస్తోంది. ఎలాంటి రిస్క్ లేకుండా మంచి రిటర్న్స్ పొందే అలాంటి కొన్ని బెస్ట్ ప్లాన్స్ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఆడబిడ్డల కోసం అందుబాటులో ఉన్న బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌లో సుకన్య సమృద్ధి యోజనం ఒకటి. ఈ పథకం వివరాల విషయానికొస్తే ఇందులో 15 ఏళ్ల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఇలా చేస్తే చిన్నారికి 21 ఏళ్లు వచ్చిన తరువాతే మెచ్యూర్ అవుతుంది. 10 ఏళ్ల కంటే తక్కువ వయస్సున్న అమ్మాయిల పేరుతో ఈ ఎకౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఇందులో ఏడాదికి గరిష్టంగా 1.5 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకానికి ప్రస్తుతం 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. ఉదాహరణకు మీ చిన్నారి పేరుపై నెలకు రూ. 5 వేలు పెట్టుబడి పెడుతూ వెళ్తే అమ్మాయికి 21 ఏళ్లు నిండాక సుమారు రూ. 28 లక్షల రూపాయలు వస్తాయి. ఇక చిన్నారుల కోసం అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్‌లో జనరల్ ప్రోవిడెంట్ ఫండ్ ఒకటి. ఈ పథకంలో పెట్టుబడి పెడితే 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి 1.5 లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. 15 ఏళ్లు కాల వ్యవధి ఉండే ఈ పథకాన్ని ఇష్టం ఉంటే మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు. ఏడాదికి 1.5 లక్షలు పెట్టుబడి పెడితే 15 ఏళ్లకు మీ అమ్మాయికి 40 లక్షల 68 వేల 209 రూపాయలు చేతికి అందుతాయి. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే మొత్తం 20 ఏళ్లు దాటాక 66 లక్షల, 58 వేల 288 రూపాయలు చేతికి వస్తాయి. ఆడ బిడ్డలకు అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌లో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఒకటి. ఇందులో 7.85 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో ఏడాదికి గరిష్టంగా రూ. 2 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చు. ఇది కేవలం రెండేళ్ల కాల వ్యవధికి మెచ్యూర్ అవుతుంది. రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే రెండేళ్ల తరువాత 2 లక్షల 32 వేల 44 రూపాయలు చేతికి వస్తాయి.

## అతి తక్కువ ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్.. ఈ నెలాఖరులోపు కొనుగోలు చేస్తేనే..



దేశ మార్కెట్ లో ఎలక్ట్రిక్ వాహనాలు సందడి చేస్తున్నాయి. రోజూ ఒక కొత్త రకం మోడల్ స్కూటర్ దర్శనమిస్తోంది. అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటున్నాయి. ప్రజలకు అందుబాటు ధరలలో, స్టైలిష్ లుక్‌తో మతి పోగొడుతున్నాయి. ఈ స్కూటర్ల కొనుగోలుపై ఆయా కంపెనీలు ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నాయి. పికప్, వేగంగా, చార్జింగ్.. ఇలా అన్ని విధాలా మెరుగైన ఈ వాహనాలకు ఆదరణ ఎంతో బాగుంటోంది. అలాగే కంపెనీలు కూడా పలు ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఈ క్రమంలో క్వాంటమ్ ఎనర్జీ స్టార్టప్ ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తోంది. తన క్వాంటమ్ ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ స్కూటర్లపై 10శాతం డిస్కౌంట్‌ను ప్రకటించాయి. తగ్గింపు రేట్లు.. ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్ స్టార్టప్ అయిన క్వాంటమ్ ఎనర్జీ తన తాజా మోడళ్లు ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ ఎలక్ట్రిక్ వాహనాలను తగ్గింపు రేట్లతో మార్కెట్ లోకి విడుదల చేసింది. వీటిపై పదిశాతం తగ్గింపు ధరను ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ తక్కువ కాలం ఉండదని తెలిపింది. గతంలో ప్లాస్మా ఎక్స్ రూ.1.20 లక్షలు, ఎక్స్‌ఆర్ రూ. 1 లక్ష ధర ఉండేవి. ప్రస్తుతం తగ్గించిన ధరలలో ప్లాస్మా ఎక్స్ రూ. 1.09 లక్షలు, ఎక్స్‌ఆర్ రూ. 89 వేలకు లభిస్తున్నాయి. ఇవి ఎక్స్ షోరూమ్ ధరలు. అయితే ఈ ఆఫర్ మార్చి 31 వరకూ మాత్రమే ఉంటుంది. కాబట్టి ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే మంచి అవకాశం. మంచి పికప్.. ప్లాస్మా ఎక్స్, ఎక్స్‌ఆర్ మోడళ్ల రెండు స్కూటర్లలో 1500 వాట్ల మోటార్, 60 లిథియం-అయాన్ బ్యాటరీ అమర్చారు. పికప్ విషయానికి వస్తే ప్లాస్మా ఎక్స్ కేవలం 7.5 సెకన్లలోనే సున్నా నుంచి 40 కేఎమ్ పీహెచ్ వేగం ఎత్తుకుంటుంది. గంటకు 65 కిలోమీటర్ల గరిష్ట వేగంతో వెళ్లవచ్చు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే సుమారు 110 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్లాస్మా ఎక్స్‌ఆర్ గరిష్ట వేగం గంటకు 60 కిలోమీటర్లు. ఈ బండిని ఒక్కసారి చార్జింగ్ చేస్తే సుమారు వంద కిలోమీటర్ల ప్రయాణం సాగించవచ్చు. వీటిలో ఎకో, స్పోర్ట్స్ అనే రెండు రకాలున్నాయి. రెండు మోడళ్లలో కీలెస్ స్టార్ట్, రివర్స్ గేర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రత్యేకతలు.. ఈ స్కూటర్లలో ఇంకా కొన్ని ప్రత్యేక ఆకర్షణలున్నాయి. ముందు, వెనుక ఎల్ఈడీ లైట్ సెటప్, బీఎమ్ఎస్, ఆన్ బోర్డ్ యూఎస్ బీ ఛార్జింగ్, టర్న్-బై-టర్న్ నావిగేషన్, బ్లూటూత్ కనెక్టివిటీ ఏర్పాటు చేశారు. వీటిపై కంపెనీ ఐదేళ్లు, లేదా 5 వేల కిలోమీటర్ల వరకూ వారంటీ ఇస్తుంది. ఈ రెండిటిలో ఏది ముందు వస్తే దానిని పరిగణనలోకి తీసుకుంటుంది. కొనుగోలుదారులు క్వాంటమ్ ఎనర్జీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టెస్ట్ రైడ్ కోసం షెడ్యూల్ చేసుకునే అవకాశం కూడా ఉంది. లేకపోతే దేశంలోని ఈ కంపెనీ షోరూమ్ లకు వెళ్లి స్కూటర్లను పరిశీలించవచ్చు.

# మ్యూచువల్ ఫండ్స్‌తో మతిపోయే రాబడి.

# రిస్క్ లేని ది బెస్ట్ పెట్టుబడి ఎంపిక ఇదే..!




కష్టపడి సంపాదించిన సొమ్ముకు మంచి రాబడి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటూ ఉంటారు. ఇందుకోసం వివిధ పెట్టుబడి మార్గాలను ఎంచుకుంటూ ఉంటారు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవలు, మ్యూచువల్ ఫండ్‌లు రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి వృద్ధికి మార్గాలుగా పనిచేస్తాయి. అయితే విభిన్న పెట్టుబడిదారుల ప్రొఫైల్‌లు, అవసరాలను లక్ష్యంగా చేసుకుంటాయి. మ్యూచువల్ ఫండ్స్ అనేవి ముందుగా నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా రాబడిని అందిస్తాయి. ఫండ్‌లోని నిర్దిష్ట హోల్డింగ్‌లపై వ్యక్తిగత నియంత్రణ పరిమితంగా ఉంటుంది. ఈ ఫండ్‌లు చిన్న పెట్టుబడి మొత్తాలతో సహా విస్తృతమైన పెట్టుబడిదారులకు బాగా సరిపోతాయి. అయితే పీఎంఎస్‌లు పెట్టుబడులు గణనీయమైన పెట్టుబడి మిగులును కలిగి ఉన్న అధిక నికర-విలువ ఉండే వ్యక్తుల కోసం రూపొందించబడ్డాయి. సాధారణంగా రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు పీఎంఎస్‌లు అనువుగా ఉంటాయి. ముఖ్యంగా పెట్టుబడిదారులు పెట్టుబడి వ్యూహం, సెక్యూరిటీల ఎంపికపై ఎక్కువ నియంత్రణను కలిగి ఉంటారు ఈ నేపథ్యంలో పీఎంఎస్, మ్యూచువల్ ఫండ్స్ మధ్య ప్రధాన తేడాలను ఓ సారి తెలుసుకుందాం. ప్రారంభంలో పీఎంఎస్ మరింత డైనమిక్ విధానాన్ని అనుమతిస్తుంది. పోర్ట్‌ఫోలియో మేనేజర్‌లు వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లలో (లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్) ముందుగా నిర్వచించిన పథకం ద్వారా నిర్బంధించబడకుండా పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. మార్కెట్ స్పెక్ట్రం అంతటా మేనేజర్ అవకాశాలను గుర్తిస్తే ఈ సౌలభ్యం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే పారదర్శకత లేకపోవడం పీఎంఎస్‌లకు ప్రతికూల అంశంగా ఉంటుంది. విభిన్న ఆస్తి వర్గీకరణలు, కేటాయింపులతో మ్యూచువల్ ఫండ్స్ కాకుండా పీఎంఎస్ పోర్ట్‌ఫోలియోలో ఆస్తి కేటాయింపు వ్యూహాన్ని అర్థం చేసుకోవడం పెట్టుబడిదారులకు మరింత సవాలుగా ఉంటుంది. కొన్ని పీఎంఎస్ పథకాలు పనితీరులో పోల్చదగిన మ్యూచువల్ ఫండ్‌లను అధిగమించినప్పటికీ, అన్నీ స్పష్టంగా నిర్వచించిన ఆదేశాలు, నిర్వహణ కోసం మార్గదర్శకాలతో మ్యూచువల్ ఫండ్స్‌లా ఒకే స్థాయి విశ్వసనీయత, అంచనాను అందించలేవు. అందువల్ల మీ పెట్టుబడి లక్ష్యాలకు సరిపోయే విధానాన్ని ఎంచుకోవడం మరియు మీ రిస్క్ ప్రొఫైల్‌కు దాని అనుకూలతను అంచనా వేయడం చాలా ముఖ్యం. పెట్టుబడికి మ్యూచువల్ ఫండ్స్ ది బెస్ట్ తక్కువ పెట్టుబడి పరిమితులు మ్యూచువల్ ఫండ్‌లు సాధారణంగా పీఎంఎస్‌తో పోల్చితే తక్కువ కనీస పెట్టుబడి అవసరాలను కలిగి ఉంటాయి. పర్యవసానంగా వారు ప్రారంభానికి నిరాడంబరమైన మూలధనంతో సహా పెట్టుబడిదారుల విస్తృత స్పెక్ట్రమ్‌కు అందుబాటులో ఉంటారు. తక్కువ ఖర్చులు మ్యూచువల్ ఫండ్స్ సాధారణంగా పీఎంఎస్‌కు విరుద్ధంగా తక్కువ ఫీజులను కలిగి ఉంటాయి. వారు సాధారణంగా నిర్వహణ, కార్యాచరణ ఖర్చులను కలిగి ఉండే వ్యయ నిష్పత్తులను వసూలు చేస్తారు. దీనికి విరుద్ధంగా పీఎంఎస్ అధిక నిర్వహణ రుసుములను కలిగి ఉంటుంది. తరచుగా రాబడిపై ఆధారపడిన పనితీరు రుసుములను కలిగి ఉంటుంది. పెట్టుబడి వ్యూహాలు మ్యూచువల్ ఫండ్‌లు ముందే నిర్వచించబడిన పెట్టుబడి లక్ష్యాలు, వైవిధ్యీకరణ వ్యూహాలకు కట్టుబడి ఉంటాయి. ఇది మొత్తం పోర్ట్‌ఫోలియోపై ఏదైనా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన పనితీరు ప్రభావాన్ని తగ్గించడం ద్వారా వివిధ ఆస్తి తరగతులు, రంగాల్లో ప్రమాద వ్యాప్తిని సులభతరం చేస్తుంది. యూనిఫాం రిపోర్టింగ్ మ్యూచువల్ ఫండ్స్ తమ హోల్డింగ్స్, పనితీరును వెల్లడిస్తూ ఆవర్తన, ప్రామాణిక నివేదికలను అందిస్తాయి. ఈ పారదర్శకత పెట్టుబడిదారులకు ఫండ్‌కు సంబంధించిన కూర్పును గ్రహించి దాని పరిణామాన్ని పర్యవేక్షించడానికి అధికారం ఇస్తుంది. ఫండ్ మేనేజర్‌లు మ్యూచువల్ ఫండ్‌లను అనుభవజ్ఞులైన ఫండ్ మేనేజర్‌లు పర్యవేక్షిస్తారు. స్థాపించి ట్రాక్ రికార్డ్‌లతో డైరెక్టర్ల బోర్డుకి జవాబుదారీగా ఉంటారు.

# మీ ఇంటి ఆవరణలో ఖాళీ స్థలం ఉందా.? ఈ పంట వేస్తే లక్షలు కాదు.. ఏకంగా కోట్లు సంపాదించొచ్చు.!

రోజురోజుకూ వ్యవసాయ రంగంలో నూతన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొత్త కొత్త ఆలోచనలతో కొందరు యువ రైతులు విదేశాలలో పండించే పంటలను సైతం మన ప్రాంతాలలో పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాటలో నడుస్తున్నారు. అంతేకాకుండా పలువురి రైతులకు ఆదర్శంగా నిలుస్తూ.. వారికి సైతం ఆ కొత్తరకం విదేశీ పండ్ల సాగు చేయడంలో మెళుకువలను వివరిస్తూ వ్యవసాయాన్ని పండగలా మార్చే ఆలోచన చేస్తున్నాడో యువ రైతు. ఇంతకీ అంత ఎక్కువ లాభాలు తీసుకొచ్చే విదేశీ పండ్ల సాగు ఏంటని అనుకుంటున్నారా.? దాని కెందుకంత డిమాండ్..! ఏ దేశాలలో ఆ పండ్ల సాగు చేస్తారు..! ఈ వివరాలు ఇపుడు తెలుసుకుందామా.. వివరాల్లోకి వెళ్తే.. ఏలూరు జిల్లా పోలవరం మండలం మామిడిగుండు గ్రామానికి చెందిన యువ రైతు వెంకట్.. అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న గ్యాక్ ఫ్రూట్ పంటను పండిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నాడు. తనకున్న కొద్దిపాటి ప్రాంతంలో పండ్ల సాగు చేస్తున్నాడు వెంకట్. వియత్నాంలో అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండ్ల సాగు గ్యాక్ ఫ్రూట్. దీనిని హెవెన్ ఫ్రూట్‌గా పిలుస్తారు. ముఖ్యంగా వియత్నాం, మలేషియా, థాయిలాండ్ దేశాలలో ఈ పంటను సాగు చేస్తున్నారు. వియత్నాం, చైనా దేశాలలో సంప్రదాయ వైద్య విధానంలో గ్యాక్ ఫ్రూట్ రసాలను ఉపయోగిస్తారు. ఈ పండు బీటా కెరోటిన్, ఒమేగా, కొవ్వు ఆమ్లాలను ఎక్కువగా కలిగి ఉంటుంది. మనదేశంలో గ్యాక్ ఫ్రూట్‌ను కేరళ రాష్ట్రంలో పండిస్తున్నారు. అయితే వెంకట్ గ్యాక్ ఫ్రూట్ పంట సాగును సోషల్ మీడియాలో చూసి ఆ పంటను తమ ప్రాంతంలో పండిం చాలనుకున్నాడు. కేరళలో ఈ పంటను పండించే రైతులను సంప్రదించి అక్కడ నుంచి మొక్కలను తెప్పించాడు. తన ఇంటి ఆవరణలో గల 1000 గజాల స్థలాన్ని పంట సాగుకు సిద్దం చేశాడు. 300 మొక్కలను కేరళ నుంచి తీసుకువచ్చాడు. అయితే అది తీగజాతి మొక్క కావడంతో ఎంచుకున్న స్థలంలో సాంప్రదాయ పద్ధతుల్లో పందిళ్లు ఏర్పాటు చేసి గత సంవత్సరం నవంబర్‌లో మొక్కలు నాటాడు. అయితే ఈ పండులో ప్రత్యేక లక్షణం ఉంది. దాని పక్వదశను వివిధ రకాల రంగుల్లో అది మనకు కనిపిస్తుంది. ప్రకాశవంతమైన ఎరుపురంగులోకి మారినప్పుడు పంట



కోయడానికి సిద్ధంగా ఉందని గుర్తించవచ్చు. అలాగే ఈ మొక్కలలో ఆడ, మగ రకాలు ఉంటాయి. రైతులు పంటపొలాల్లో వీటిని పక్కపక్కనే నాటితే పరాగసంపర్కం చెందుతాయి. సహజంగా కీటక పరాగసంపర్కానికి బదులుగా చేతితో మొక్కలను పరాగసంపర్కం చేసినప్పుడు మెరుగైన దిగుబడి వస్తుంది. ఈ పండు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. కిలో గ్యాక్ ఫ్రూట్ పండ్ల ధర రూ.1000 నుంచి రూ.1200 వరకు ఉంది. అధిక ధరతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటం పంట సాగుపై రైతు వెంకట్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ లాభాలు వచ్చే పంటగా దీన్ని రైతులు పండిస్తే బాగుంటుందని యువ రైతు వెంకట్ భావిస్తున్నారు.

## నీతా అంబానీ తాగే టీ కప్పు ధర తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే..! ఇక ఎలాంటి షూస్ వేస్తారంటే..



అపర కుబేరుడు, దేశంలోనే అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ భార్య టీ తాగుతూ సాధారణ వ్యక్తిలా తన రోజును ప్రారంభిస్తుందట. విలాసవంతమైన జీవనశైలితో పాటు, నీతా అంబానీ తన ఫ్యాషన్ సెన్స్, అందంతో ఎప్పుడూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంటారు. నీతా అంబానీ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన హాబీల గురించి చెప్పారు. ఇప్పటికీ ఆ ఇంటర్వ్యూ వివరాలు ఒక్కొక్కటిగా వైరల్ అవుతూనే ఉన్నాయి. జపాన్‌లోని పురాతన క్రాకరీ బ్రాండ్ అయిన నోరిటాకే కప్పులో టీ తాగడం ద్వారా రోజును ప్రారంభిస్తానని ఆమె ఆ ఇంటర్వ్యూలో చెప్పింది. నోరిటాకే క్రోకరీ ప్రత్యేకత ఏంటంటే, దీనికి బంగారు అంచు ఉంటుంది. 50 ముక్కల సెట్ ధర రూ. 1.5 కోట్లు. అంటే ఒక కప్పు టీ ఖరీదు రూ.3 లక్షలు. అలాగే, నీతా అంబానీకి కూడా బ్రాండెడ్ వాచీలంటే చాలా ఇష్టమని చెప్పారు. వాచ్ సేకరణలో బల్గారి, కార్టియర్, రాడో, గూచీ, కాల్విన్ క్లైన్ మరియు ఫాసిల్ వంటి బ్రాండ్‌లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల వాచీల ధర రూ.1.5 నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుంది. నీతా అంబానీ బ్యాగ్‌ల కలెక్షన్ కూడా అద్భుతం. ఆమె ఆభరణాలు వజ్రాలతో తయారు చేయబడినవి మాత్రమే కాదు, ఆమె హ్యాండ్ బ్యాగ్‌లు కూడా వజ్రాలతో నిండి ఉన్నాయి. ఆమె సేకరణలో చానెల్, గోయార్డ్ మరియు జిమ్మీ చూ కెర్రీ వంటి ప్రపంచంలోని అత్యంత ఖరీదైన బ్రాండ్‌ల హ్యాండ్‌బ్యాగ్‌లు ఉన్నాయి. నీతా అంబానీ చాలా ఫంక్షన్లలో జుడిత్ లీబర్ గానిష్ క్లచ్‌తో కనిపిస్తుంది. ఈ చిన్న సైజు క్లచ్‌లు వజ్రాలతో నిండి ఉంటాయి. వాటి ధర రూ.3-4 లక్షల నుంచి మొదలవుతుంది. నీతా అంబానీకి స్టైలిష్ షూస్ అంటే చాలా ఇష్టం. ఒక ఆంగ్ల దినపత్రిక ప్రకారం, నీతా అంబానీ దుస్తులు, బూట్లు ఒకసారి వేసినవి తిరిగి రిపీట్ కావని తెలిసింది. ఆమె పెడ్రో, గార్సియా, జిమ్మీ చూ, పెల్మోరా, మార్లిన్ బ్రాండ్‌ల నుండి బూట్లు, చెప్పులను ధరిస్తారు. ఈ అన్ని బ్రాండ్ల షూలు రూ. 1 లక్ష నుండి ప్రారంభమవుతాయి.

## కార్ల ఏసీల్లో సమస్యల దెబ్బ.. ఈ టిప్స్ పాటిస్తే సూపర్ కూలింగ్ ఎక్స్‌పీరియన్స్ మీ సొంతం



కార్ల యజమానులకు దినదిన గండంగా ఉంటుంది. అసలే వేడితో ఇబ్బంది పడాలంటే అదే సమయంలో కార్ల సమస్యలు సగటు వినియోగదారుడిని వేధిస్తూ ఉంటాయి. ముఖ్యంగా ఎండలు పెరిగే కొద్దీ మీ కారు ఎయిర్ కండిషనింగ్ (ఏసీ) సిస్టమ్ సమస్యలను పెంచుతూ ఉంటుంది. కాబట్టి వేసవిలో కారులోని ఏసీ వర్కింగ్ కండిషన్‌లో ఉండేలా చూసుకోవడం చాలా కీలకం. సరిగ్గా పని చేయని ఏసీ మీ కారు ప్రయాణాన్ని ఇబ్బందిగా మారుస్తుంది. ప్రయాణాన్ని ఒక భయంకరమైన అనుభూతిని కలిగిస్తుంది. అయితే కొన్ని సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా వేసవిలో కూడా సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అనుభూతి పొందవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. వేసవి వేడి మీ ప్రయాణాలను చెడగొట్టకుండా, మీ కారు క్యాబిన్‌ను రిఫ్రెష్‌గా చల్లగా ఉంచడానికి చురుకైన చర్యలు తీసుకోవాలి. మండే వేసవిలో వేడిని తట్టుకోవడానికి, మీ కారు క్యాబిన్‌ను చల్లగా ఉంచుకోవడంలో కీలకమైన ఏసీలో సమస్యలకు చెక్ పెట్టడానికి నిపుణులు కొన్న సలహాలు ఇస్తున్నారు. నిపుణులు తెలిపే ఆ సూచనలు ఏంటో? ఓ సారి తెలుసుకుందాం. కారు సర్వీస్ వేసవిలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అనుభూతి చెందాలంటే వేసవికి ముందే మీ కారు ఏసీను సర్వీసింగ్ చేయించడం ఉత్తమం. సర్వీస్ చేసిన ఏసీ సిస్టమ్ సమర్థవంతంగా పని చేస్తుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి మీకు అవసరమైన ఉపశమనాన్ని అందిస్తుంది. ప్రయాణించే ముందు జాగ్రత్తలు మీ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు మీ కారుని ముందుగా చల్లబర్చాలి. అంటే ప్రయాణానికి ముందే వేడి గాలి నుంచి తప్పించుకోవడానికి కొన్ని నిమిషాల పాటు కారు తలుపులు లేదా కిటికీలను తెరవాలి. మీ కారులో సన్‌రూఫ్ ఉంటే దాన్ని కూడా తెరవడం ఉత్తమం. ఏసీ సెట్టింగ్స్ మీరు కారులోకి ప్రవేశించినప్పుడు ఏసీను ఆన్ చేసి మొదట రీసర్క్యులేషన్ మోడ్‌ను స్విచ్ ఆఫ్ చేయండి. ఇది ఏసీను స్వచ్ఛమైన బయటి గాలిని ఉపయోగించడానికి అనుమతిస్తుంది. క్యాబిన్‌ను వేగంగా చల్లబరుస్తుంది. క్యాబిన్ ఉష్ణోగ్రత పడిపోయిన తర్వాత శీతలీకరణ సామర్థ్యాన్ని పెంచడానికి రీసర్క్యులేషన్ మోడ్‌ను తిరిగి ఆన్ చేయాలి. ఉష్ణోగ్రత గరిష్ట శీతలీకరణ కోసం ఏసీ ఉష్ణోగ్రతను అత్యల్ప సెట్టింగ్‌కు సెట్ చేయాలి. అలాగే గాలి ప్రవాహాన్ని పెంచాలి. అయితే ఇది మీ కారు ఇంధన సామర్థ్యాన్ని కొద్దిగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి. ఏసీ వెంట్స్ మీరు ఒంటరిగా ప్రయాణిస్తుంటే మీ వైపు ఉన్న ఏసీ వెంట్‌లను మాత్రమే తెరిచి ఉంచాలి. మిగిలిన వాయు ప్రవాహాన్ని మీ వైపుకు మళ్లించాలి. అలాగే ఎక్కువ మంది ట్రావెల్ చేస్తుంటే సరైన సౌలభ్యం కోసం ప్రయాణీకుల వైపు గాలి ప్రవాహానికి నేరుగా వెంట్‌లను సర్దుబాటు చేయాలి.




# చందన



## పెరుగు, యోగార్ట్ ఏదీ ఆరోగ్యానికి బెటర్ అంటే..!

పెరుగు, యోగార్ట్ చూడటానికి ఒకేలా ఉంటాయి. అయితే రెండు ఒకటి కాదు. ఇవి రెండు విభిన్నమైన పాల ఆధారిత ఉత్పత్తులు. చాలామంది పెరుగును విదేశాల్లో యోగర్ట్ అంటారేమో అని అనుకుంటారు. కానీ అసలు విషయం వేరు. ఈ రెండింటి ఆకారం, నిర్మాణం, రుచులు, పోషక విలువల్లో కొన్ని చిన్న చిన్న తేడాలు ఉన్నాయి. అవేంటో సవివరంగా తెలుసుకుందాం.! పెరుగు సంగతి మనకు తెలిసిందే. కాచిన పాలు చల్లారాక కాస్త పెరుగు వేస్తే కొన్ని గంటల్లో పాలు మొత్తం పెరుగు అయిపోతాయి. ఇందుకు కారణం.. పెరుగులో ఉండే బ్యాక్టీరియా. ఆ బ్యాక్టీరియా పాలను తినేసి.. పెరుగుగా మార్చేస్తుంది. కొంతమంది నిమ్మరసం, వెనిగర్ వంటివి కూడా వేసి.. పెరుగుగా మార్చుతారు. యోగర్ట్ అనేది మరో రకం. దీన్ని మన ఇళ్లలో తయారుచెయ్యలేం. అంటే.. దీని తయారీలో కృత్రిమ యాసిడ్స్ కలుపుతారు. అంటే ఇది కృత్రిమ ప్రక్రియ ద్వారా తయారయ్యేదని చెప్పవచ్చు. అయితే ఈ రెండింటికి సరైన ఉష్ణోగ్రత ఉంటేనే మంచి రుచి ఆకృతి ఉంటుందనేది గ్రహించాలి. ఇక్కడ పెరుగులో తక్కువ మొత్తంలో బ్యాక్టీరియా ఉంటుంది. అది కూడా ఒకే రకమైన జీవ కుటుంబానికి చెందినది కాదు. పెరుగులో రకరకాల సూక్ష్మక్రిములు ఉంటాయి. ప్రత్యేకించి ఇదీ అని ఏదీ ఉండదు. అన్నీ కలిసి ఉంటాయి. యోగర్ట్ తయారీలో అలా కాదు.. ప్రత్యేకమైన బ్యాక్టీరియాను వాడుతారు. అయితే చాలామందికి పెరుగు నచ్చదు. అంటే.. వారికి పెరుగులోని లాక్టోజ్ పడదు. అలర్జీ వస్తుంది. అలాంటి వారు యోగర్ట్ బెటర్. అందులోనూ గ్రీక్ స్టైల్ యోగర్ట్ వారికి సరిగ్గా సెట్ అవుతుంది. గ్రీక్ యోగర్ట్ చిక్కగా ఉంటుంది. దేశవాళీ పెరుగు ఎప్పుడూ ఒకే ఫ్లేవర్‌తో ఉంటుంది. పుల్లగా, కమ్మగా ఉంటుంది. యోగర్ట్ అలా కాదు.. అందులో రకరకాల పండ్ల ఫ్లేవర్స్ కలుపుతారు. అంటే స్ట్రాబెర్రీ, మ్యాంగో, చాక్లెట్ ఫ్లేవర్ ఇలా. అందుకే యోగర్ట్ పిల్లలకు బాగా నచ్చుతుంది. యోగర్ట్‌ని రెడీ టూ ఈట్ ప్యాక్స్‌లో అమ్ముతుంటారు. ఏది బెటర్ అంటే..? పెరుగు, యోగర్ట్ రెండింటిలోనూ పోషకాలు ఉంటాయి. పెరుగు మన శరీరానికి చలవ చేసి.. వేడిని తగ్గిస్తుంది. మసాలాల వల్ల బాడీలో పెరిగే వేడిని పెరుగు సరిచేస్తుంది. యోగర్ట్‌లో ప్రోటీన్ ఎక్కువ. పెరుగుతో పోల్చితే దాదాపు డబుల్ ఉంటుంది. రెండింటిలోనూ మనకు కావాల్సిన విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవి ముసలివారిలో కీళ్లనొప్పులు, అస్థియోపోరోసిస్ వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా పెరుగులో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలకు బలం ఇస్తుంది. ఈ రెండింటిలోనూ ఏదో ఒకటి మాత్రమే తినాలి అనుకుంటే.. అప్పుడు బెటర్ ఏది అనుకుంటే.. పెరుగే అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే.. యోగర్ట్ వల్ల బరువు పెరిగే అవకాశం ఎక్కువ. అలాగే రెండింటిలో ఏది వాడినా సైడ్ ఎఫెక్ట్స్ పెద్దగా ఉండవు.

## పుట్టబోయే బిడ్డల రూపురేఖలకు.. తల్లి ఆహారపు అలవాట్లకు బలమైన లంకె..!



గర్భం ధరించగానే కాబోయే తల్లులు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే, పుట్టబోయే బిడ్డల రూపురేఖలకు తల్లి ఆహారపు అలవాట్లకు బలమైన లంకె ఉంటుందని ఒక అధ్యయనం తెలిపింది. దీన్ని నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్ ప్రచురించింది. గర్భంలో బిడ్డ శరీరం రూపుదిద్దుకునే దశలో తల్లి తీసుకునే ఆహారం గణనీయమైన ప్రభావం చూపుతుందని ఈ అధ్యయనం వెల్లడించింది. తల్లి ఆహారంలో ప్రొటీన్ స్థాయులకు జన్యువుల పనితీరుకు సంబంధం ఉంటుందని ఈ అధ్యయనంలో పరిశోధకులు కనుక్కొన్నారు. ముఖ్యంగా ఎంటీఓఆర్‌సీ1 జన్యువులతో ఈ లంకె ముడిపడి ఉంటుంది. పిండం, కపాలం, ముఖం (క్రేనియోఫేషియల్) ఆకారంపై ఈ జన్యువులు నేరుగా ప్రభావం చూపుతాయని పరిశోధకులు తెలిపారు. తల్లుల ఆహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటే బిడ్డల దవడలు బలంగా, పదునుగా ఉంటాయి. పెద్ద ముక్కులు ఏర్పడతాయి. అదే ప్రొటీన్లు తక్కువగా ఉంటే మాత్రం పలుచటి, కొనదేలిన లక్షణాలు ఉంటాయట. అంటే తల్లులు తీసుకునే ప్రొటీన్లు పిల్లల దవడలు, ముక్కు రూపం, పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయన్నమాట. కాగా, తల్లులు తీసుకునే ఆహారం నవజాత శిశువుల ఆరోగ్యానికి సంబంధం ఉంటుందని ఇంతకుముందు అధ్యయనాల్లోనే వెల్లడైంది. ఉదాహరణకు%ౌ% పూర్తిగా మొక్కల ఆధారిత ఆహారమే తీసుకునే వేగన్ తల్లుల పిల్లలు పుట్టినప్పుడు తక్కువ బరువుతో ఉంటారు. ఇక ఊబకాయం ఉన్న తల్లులు జీవక్రియలకు సంబంధించిన ముప్పు ఉండే పిల్లలకు జన్మనిస్తారని మరో అధ్యయనం కనుక్కొంది. ఇలాంటి పిల్లలకు ముందుముందు ఫ్యాటీ లివర్ డిసీజ్ లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని ఆ అధ్యయనం తెలిపింది. ఇలా ఉంటే ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్కువగా తినే తల్లులు తమ కడుపులో ఉన్న పిండాలకు హానికరమైన రసాయనాలను అందిస్తారని మరో అధ్యయనం హెచ్చరించింది.


# వందేళ్ల చరిత్ర గలిగిన అలీగఢ్ విశ్వవిద్యాలయానికి తొలి మహిళా వీసీ!

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అలీగఢ్ ముస్లీం విశ్వవిద్యాలయానికి తొలి మహిళ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ నైమా ఖాతూన్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో విద్యామంత్రిత్వశాఖ ఖాతూన్‌ని వీసీగా నియమించింది. దీంతో అలీఘఢ్ విశ్వవిద్యాలయం మహిళా వైస్ ఛాన్సలర్‌ని కలిగి ఉన్న మూడవ కేంద్రీయ విశ్వవిద్యాలయంగా అవతరించింది. ఈ విశ్వవిద్యాలయం 123 ఏళ్ల చరిత్రలో ఈ పదవికి నియమితులైన తొలి మహిళ ఖాతూన్. అయిదేళ్ల పాటు ఆమె ఈ బాధ్యతల్లో కొనసాగుతారు. నైమా ఖాతూన్ అలీగఢః విశ్వవిద్యాలయం నుంచే మనస్తత్వ శాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1988లో అదే విభాగంలో లెక్చరర్‌గా తన ప్రస్థానం ప్రారంభించారు. క్రమంగా ఏప్రిల్ 1998లో అసోసీయేట్ ప్రొఫెసర్‌గా, ఆ తర్వాత 2006లో పూర్తి స్థాయిలో ప్రొఫెసర్‌గా మారారు. ఆమె డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్, చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. ఆమె సైకాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్‌గా, చైర్‌పర్సన్‌గా పనిచేయడాని కంటే ముందు 2014లో మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించారు. అలాగే ఆమె నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా, సెంట్రల్ ఆఫ్రికాలో ఒక ఏడాది



పాటు ప్రొఫెసర్‌గా బోధించారు. ఆమె అలీగఢ్ విశ్వవిద్యాలయంలో వివిధ అడ్మినిస్ట్రేటివ్ పాత్రలలో కూడా పనిచేశారు, రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్, డిప్యూటీ ప్రొక్టర్, ఇందిరా గాంధీ హాల్ అండ్ అబ్దుల్లా హాల్ రెండింటిలోనూ ప్రోవోస్ట్‌గా పనిచేశారు. ఆమె సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్, ఢిల్లీ, అలీగఢ్ విశ్వవిద్యాలయాల్లో డాక్టోరల్ వర్క్ నిర్వహించారు. అంతేగాక తన పరిశోధన పత్రాలను యూనివర్శిటీ ఆఫ్ లూయిస్‌విల్లే (%ఖూాా%), యూనివర్శిటీ ఆఫ్ ఆల్బా యూలియా (రొమేనియా), చులాలాంగ్‌కార్న్ విశ్వవిద్యాలయం (బ్యాంకాక్), ఇస్తాంబుల్ (టర్కీ, స్టన్ (%ఖూాా%) రెండింటిలోని హెూలింగ్స్ సెంటర్‌లో సమర్పించారు. అంతేగాదు నైమా రచయిత, పరిశోధకురాలిగా రెండు పుస్తకాలను కూడా రచించారు. అలాగే ఆమె రచించిన క్లినికల్, హెల్త్, అప్లైడ్ సోషల్,ఆధ్యాత్మిక సైకాలజీ వాటికి సంబంధించిన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్‌లలో ప్రచురితమయ్యాయి. వృత్తిలో అల్ రౌండ్ ఎక్సలెన్స్ పరంగా నైమా ఖాతూన్ పాపా మియాన్ పద్మ భూషణ్ బెస్ట్ గర్ల్ అవార్డు వరించింది.

# బ్రెయిన్ స్ట్రోక్‌ను ముందుగానే ఇలా ఫాస్ట్‌గా గుర్తించండి..!




ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరికి స్ట్రోక్ వస్తుందో ఖచ్చితంగా తెలుసుకోలేము. గుండెపోట్లు ఇప్పుడు యువకుల్లో కూడా సాధారణమైపోయింది. జ్వరంలా గుండెపోటు దాదాపు చాలా మందికి వచ్చి వెళ్తుంది. అయితే ఈ హార్ట్ స్ట్రోకుల, బ్రెయన్ స్ట్రోకులను రాకుండా ముందే వీటి లక్షణాలను తెలుసుకొని జాగ్రత్త పడవచ్చు. ఆ లక్షణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారు. మెదడుకు రక్తప్రసరణ జరగనప్పుడు లేదా నిలిచిపోయినప్పుడు ఈ బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో మరిన్ని ఎన్నో రుగ్మతలు వచ్చే అవకాశం ఉంది. వీటిని ముందుగానే గుర్తించడం ఎంతో అవసరం శరీరం మొత్తం బలహీనంగా నిద్రపోకపోతే వచ్చే సమస్యలివే.. తీవ్రంగా హెచ్చరిస్తున్న పరిశోధకులు..! బ్రెయిన్ స్ట్రోక్ గానీ లేదా హార్ట్ స్ట్రోక్.. ఈ స్ట్రోకులు వచ్చే ముందు శరీరం మొత్తం ఒక్కసారిగా బలహీనంగా మారుతుంది. కొంతమందికి శరీరం మొత్తం తిమ్మిరి వచ్చినట్లు అనిపిస్తుంది. అయోమయం మాట్లాడటంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. మాటలు గతంలోలాగా సాధారణంగా మాట్లాడలేరు. పదాలను కూడా సరిగ్గా ఉచ్చరించలేరు. ఎదుటివారు మాట్లాడిన విషయాలను కూడా సరిగ్గా అర్థం చేసుకునే స్థితిలో ఉండరు. మామిడి పండ్లు తినడానికి ముందు నీళ్ళలో ఎందుకు నానబెట్టాలి? ఖచ్చితంగా తెలుసుకోవల్సిన విషయం మెదడుకు రక్తప్రసరణ కొంత ఆగిపోవడం వల్ల చుట్టూ ఉన్న పరిస్థితులను కూడా సరిగ్గా అర్థం చేసుకోలేరు. సంభాషించే సమయంలో మాట్లాడటానికి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటారు. కన్ఫ్యూజన్‌కు ఎక్కువగా గురౌతారు. చూపు మందగించడం చూపు మందగించే అవకాశం ఉంది. ఒక కన్ను లేదా రెండు కళ్లు దెబ్బతినే పరిస్తితి రావచ్చు. దగ్గరున్న వస్తువులను కూడా సరిగ్గా చూసే అవకాశం లేదు. మీరు గతంలో జీవితంలో ఎప్పుడూ అనుభవించలేని తలనొప్పికి గురికావచ్చు. ఈ పరిస్థితిలో స్పృహ కూడా కోల్పోయే అవకాశముంది. కాళ్లు స్ట్రోక్‌కి గురైనప్పుడు సరిగ్గా నిలబడి తమను తాము బ్యాలెన్స్ చేసుకునే పరిస్థితి కూడా ఉండదు. నడవడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారు. తమ శరీరంపైనే అదుపును కోల్పోతారు. ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలిపోతారు. తీవ్రమైన అలసటకు గురౌతారు. ఎంత విశ్రాంతి తీసుకున్నా, శరీరాన్ని యాక్టివ్ చేసే గ్లూకోజ్ ఉన్న ఎన్ని పానియాలు తాగినా అలసట అలాగే ఉంటుంది. ముఖం బ్రెయిన్ స్ట్రోక్ వల్ల చేతులు, కాళ్లు, తలనొప్పితో పాటు ముఖంపైనా తీవ్ర ప్రభావం చూపెడుతుంది. స్ట్రోక్‌కి గురైనప్పుడు ఓ వైపు ముఖం సరిగ్గా పనిచేయని విధంగా అయిపోతుంది. నోరు కింద పడిపోయినట్లు కనిపిస్తుంది. పూర్తిగా నవ్వడానికి, హావభావాలు వ్యక్తపరచడానికి కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారు. మెదడు దెబ్బ తిని పనిచేయడం ఆగిపోయే పరిస్థితి కాబట్టి స్పృహను కోల్పోతారు. స్ట్రోక్ తీవ్రంగా ఉన్నప్పుడే స్పృహను కోల్పోయే అవకాశం ఉంది. అవగాహన హార్ట్ స్ట్రోక్ గురించి అవగాహన ఉంది కానీ ఈ బ్రెయిన్ స్ట్రోక్ పై చాలా మందికి అవగాహన తక్కువ అని చెప్పుకోవచ్చు. ఎవ్వరిలోనైనా పై లక్షణాలు కనిపిస్తే వెంటనే బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైనట్లు అంచనాకు వచ్చి ముందు జాగ్రత్తలు వెంటనే పాటించాలి. బ్రెయన్ స్ట్రోక్‌ను గుర్తించడాని ఫాస్ట్ పద్ధతి బ్రెయిన్ స్ట్రోక్‌ను త్వరగా గుర్తించడానికి వైద్య నిపుణులు పరిశోధకులు కొత్తగా ఓ సులువైన ఫార్ములాను అందరి ముందుంచారు. బ్రెయిన్ స్ట్రోక్ అని తెలుసుకోవడానికి ఫాస్ట్ పద్ధతిని ముందుచారు. ఈ టర్మినాలజీని గుర్తుపెట్టుకొని వ్యవహరిస్తే బ్రెయన్ స్ట్రోక్ వచ్చిన వారిని వెంటనే కాపాడే అవకాశం ఉంది.

# నిద్రపోకపోతే వచ్చే సమస్యలివే.. తీవ్రంగా హెచ్చరిస్తున్న పరిశోధకులు..!



ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలలు సంమృద్ధిగా ఉండే ఆహారాలు తినడమే కాదు కంటి నిండా నిద్రకూడా పోగలగాలి, అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మంది ఉద్యోగాలు చేసుకుంటూ కంటి నిండా నిద్రపోలేక పోతున్నారు. ఆరోగ్య నిపుణులు, పరిశోధకుల ప్రకారం 18 ఏళ్ల వయసు దాటిన ప్రతీ ఒక్కరూ రోజుకు 7 గంటలు నిద్రపోవాలి. కానీ అలా జరగడం లేదు. ప్రతీ 10 మందిలో ఒకరు రోజుకు 1 లేదా 2 గంటలు తక్కువగా నిద్రపోతున్నారు. 30 శాతం మంది ఈ సమస్యలో ఇరుక్కున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయ్. సరిగ్గా నిద్రపోకపోతే వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకుందాం. నిద్ర డ్రైవింగ్ నిద్రలేకపోవడం వల్ల రోడ్డ ప్రమాదాలు కూడా జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. 2017 రోడ్డు ప్రమాదాల్లో 91వేల కేసులు నిద్రలో డ్రైవింగ్ చేసినందువల్ల జరిగినట్లు పోలీసులు అధికారిక లెక్కల ద్వారా కనుగ్గొన్నారు. ఈ కేసుల్లో 800 మంది మృతి చెందగా 50 వేలమంది వరకు తీవ్రగాయాలతో బాధపడ్డారు. బ్రెయిన్ స్ట్రోక్‌ను ముందుగానే ఇలా ఫాస్ట్‌గా గుర్తించండి..! బరువు పెరగడం రోజుకు 6 గంటలకంటే తక్కువ నిద్రపోయేవారు తప్పకుండా అధిక బరువు సమస్యను ఎదుర్కొంటారు. వీరి బాడీ మాస్ ఇండెక్స్ (బీఎమ్ఐ) కూడా 7 రెట్లు అధికంగా ఉంటుంది. రోజుకు ఏడు గంటలు నిద్రపోయేవారి బాడీ మాస్ ఇండెక్స్ తక్కువగానే ఉన్నట్లు చెబుతున్నారు. హాలుసినేషన్స్, ఊహలు రోజుకు 24 గంటల్లో ఎప్పుడూ సరిగ్గా నిద్రపోకపోతే, హాలుసినేషన్స్ వస్తాయ్. హాలుసినేషన్స్ అంటే లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లుగా కనిపించడం. రోజులో నిద్రకు ప్రత్యకమైన సమయం కేటాయించకపోతే హులుసినేషన్స్‌లో ఆరోగ్యం తీవ్రగం దెబ్బతింటుంది. నిద్రలేక ప్రేమలో గొడవ నిద్రకు సరిగ్గా వెళ్లని వారి వైవాహిక జీవితం, ప్రేమ జీవితం దెబ్బతింటుందని పరిశోధకులు అంటున్నారు. రాత్రి బెడ్‌పై ఒకరు పడుకుంటే మరొకరు నిద్రకోసం కుస్తీ పడ్డం చేసినప్పుడు, ఇద్దరికీ వేరు వేరు టైమింగ్‌లో నిద్రపోవలసి వస్తుంది. అలా జరిగినప్పుడు ఇద్దరూ పూర్తిగా నిద్రపోయే పరిస్థితి ఉండదు. ఇద్దరూ ఒకేసారి పడుకొని నిద్రలోకి జారుకుంటే వారి దాంపత్య జీవితం కూడా బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమి సమస్య మీ రోగనిరోధక శక్తిని కూడా దెబ్బ తీస్తుంది. ఓ పరిశోధన ప్రకారం.. సరిగ్గా నిద్రపోని వారు ఏదైనా అనారోగ్యానికి గురైనా వైరస్ బారిన పడ్డా వెంటనే తీవ్ర అనారోగ్యానికి లోనవుతారని పరిశోధకులంటున్నారు. నిద్రలేమి ఓ అనారోగ్య సమస్య అయినప్పటికీ దానిని నయం చేసుకునే సామర్ధ్యం వారి చేతుల్లోనే ఉందని దీనికి వైద్యులు కూడా అవసరం లేదంటున్నారు. బెడ్‌రూంను నీటిగా వుంచుకొని, పనిఒత్తిడిని ఎక్కువగా పెంచుకోకుండా, సహనంతో పనులు చేసుకుంటూ వెళ్తే నిద్రసమస్యలు రావని చెబుతున్నారు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.



# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హోం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హోం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.



# యానిమల్‌ను బీట్ చేయనున్న పుష్ప-2

మరో 19 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డుల కెక్కుతుంది. ఎందుకంటే ఇంతకు ముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.

# నవ్వుతో హద్దులు చెరిపేయ్యాలి... శ్రీలీల

పుష్ప 2'లో ఐటమ్ సాంగ్‌కి శ్రీలీల 5కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నదని ఫిల్మ్ వర్గాల్లో టాక్. ఆమె డ్యాన్సింగ్ టాలెంట్‌కి అదేం పెద్ద ఎక్కువ కాదని శ్రీలీల అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే.. 'ది వైల్డ్ చైల్డ్' పేరుతో శ్రీలీల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోషూట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నది. ఇది కేవలం ముఖ హావభావాలకు సంబంధించిన ఫొటోషూట్ కావడం విశేషం. ఈ ఫొటోషూట్‌లో శ్రీలీల తన అందమైన కళ్లను, అంతకంటే అందమైన తన నవ్వునూ ఎలివేట్ చేస్తూ తెగ సందడి చేసింది. 'అందంగా నవ్వాలి.. హద్దులు చెరిపేయాలి.. వాలుగా చూడాలి.. కవ్వింతగా కనుసైగ చేయాలి..' ఇలా కొటేషన్స్ ఇస్తూ.. దానికి తగ్గట్టు క్లోజ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శ్రీలీల కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. ఇక శ్రీలీల సినిమాల విషయానికొస్తే.. ఆమె ఐటమ్ నంబర్ చేసిన 'పుష్ప 2' వచ్చే నెల 5న విడుదల కానుంది. అదే నెల 25న క్రిస్మస్ కానుకగా నితిన్ 'రాబిన్‌హుడ్'తో ప్రేక్షకులను పలకరించనుంది శ్రీలీల. ఇక రవితేజ 'మాస్ జాతర' ఎలాగూ ఉంది. పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో కూడా శ్రీలీలే వన్ ఆఫ్ ది హీరోయిన్. వీటితోపాటు తమిళ్‌లో కూడా ఓ సినిమా చేస్తున్నదని సమాచారం.







# సాహిబా ప్రేమలో మునిగితేలుతున్న విజయ్

అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరియే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.

# ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?

## కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

# నాగ చైతన్యతో మరోసారి జత కట్టనున్న బుట్టబొమ్మ.!

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య విరుపాక్ష దర్శకుడితో ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ ఓ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోనున్నారని టాక్ నడుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు 10 ఏండ్ల తర్వాత వీరిద్దరి మళ్లీ కలిసి నటించనున్నారు. ఇంతకుముందు వీరిద్దరు కలిసి 'ఒక లైలా కోసం' అనే సినిమా చేశారు. 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది.



# ధనుష్‌పై నయనతార విమర్శలు

లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.





# మలయాళ దర్శకుడికి ఓకే చెప్పిన నాని

ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజీత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com